## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:48 | బుధవారం సెప్టెంబర్ 10 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ప్రజాకవి కాళోజీకి సిఎం రేవంత్ నివాళి



న్యూఢిల్లీ,సెప్టెంబర్9 :
ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆమనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. ఢిల్లీలోని తన నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయనతో పాటు పలువు ఎంపీలు. కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు- వేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు బయలుదేరారు.

## ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎన్నిక

» 452 ఓట్లు పొందిన రాధాకృష్ణన్

» సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు



2లో..

న్యూఢిల్లీ,సెప్టెంబర్9 :
ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ గెలుపొందారు. ఎన్నికల పోలింగ్ పక్రియ సాయంత్రం 5 గంటలకు ముగియగా, ఓట్ల లెక్కింపు అనంతరం రాత్రి 7:30 గంటలకు ఫలితాలు వెలువరించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు-రాగా, ఇండీ కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు- వచ్చాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికలో మొత్తం 97 శాతం పోలింగ్ నమోదైంది. 768 మంది ఎంపీలు ఓటు- హక్కు వినియోగించుకున్నారు. 13 మంది మినహా మిగతా ఎంపీలంతా ఓటు వేశారు. ఇలా ఉండగా, ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో అధికార ఎన్‌డిఎ కూటమి నుంచి సీపీ రాధాకృష్ణన్, ఇండీ కూటమి నుంచి బి.సుదర్శన్‌రెడ్డి పోటీ- చేసిన సంగతి తెలిసిందే.ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరులో అంతిమ విజయం బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ నే వరించింది. భారత రాష్ట్ర సమితి, బీజేడీ, శిరోమణి అకాలీదళ్ సభ్యులు ఓటు వేయలేదు. ఉపరాష్ట్రపతి అభ్యర్థులుగా ఎన్డీయే తరఫున సీపీ రాధా కృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పోటీ- చేశారు. పార్లమెంట్ నూతన భవనంలోని 'ఎఫ్-101 వసుధ'లో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు పక్రియ చేపట్టారు.



## ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి

- వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి
- రుణాల రీ స్ట్రక్చర్‌కు అనుమతించి భారం తగ్గించండి
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలమ్మకు సిఎం రేవంత్ వినతి

న్యూఢిల్లీ,సెప్టెంబర్9 :
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ- అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేశారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు సీఎం వెంట ఉన్నారు. రేవంత్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు.ఈ భేటీ-లో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు , వరదల వల్ల సంభవించిన నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలను ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇచ్చింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. తెలంగాణలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు.

మిగతాద్ది 2 లో

### రూ.4లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన టౌన్ ప్లానింగ్ అధికారిణి



నార్సింగి (హైదరాబాద్):
నార్సింగి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారిణి మణిహారిక ఏసీబీకి చిక్కారు. మంచిరేవులలో ప్లాట్ ఎల్ఆర్ఎస్ క్లియర్ చేసేందుకు రూ.10లక్షలు ఇవ్వాలని వినోద్ అనే వ్యక్తిని ఆమె డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఇవాళ రూ.4లక్షలు తీసుకుంటుండగా మణిహారికను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో సోదాలు కొనసాగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు గతంలో జారీ చేసిన అనుమతులకు సంబంధించిన ఫైళ్లను అధికారులు తనిఖీ చేస్తున్నారు.

### 34 జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్ల ఏర్పాటు

» ఆన్‌లైన్‌లో ప్రారంభించిన మంత్రి దామోదర



సంగారెడ్డి,సెప్టెంబర్9 :
34 జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ నుంచి అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ వైద్య ఆసుపత్రుల్లో


### వ్యవసాయ రంగంపై వైకాపా దాష్టీకం

»మంత్రి అచ్చెన్నాయుడు
»రైతులను నిట్టనిలువునా ముంచిన వైకాపా ప్రభుత్వం
»యూరియా, విత్తనాలు, భీమా, మద్దతు ధరలతో మోసాలు
»రైతు సంతోషమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
»వైకాపా హయాంలో పూర్తిగా దెబ్బతిన్న పశు, మత్స్య రంగాలు
»కూటమి ప్రభుత్వంలో రైతులకు సరళీకృత సేవల అందుబాటు



2లో..

## రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పటిష్టం



»జాతీయ సగటును దాటిన వృద్ధి రేటు
»తొలి త్రైమాసికంలో 10.50% వృద్ధి
»సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు
»పరిశ్రమల రంగంలో అత్యధిక వృద్ధి
»పలు రంగాల్లో పురోగతిపై ప్రత్యేక అధ్యయనం
»17.1% వృద్ధి లక్ష్యంగా కృషి చేయాలని అధికారులకు సూచన
»సుస్థిర ఆర్థిక వ్యవస్థకు సీఎం దిశానిర్దేశం

సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టుగా తదుపరి కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో అన్నారు. క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వృద్ధి అంచనాలను ముఖ్యమంత్రి పరిశీలించారు.

2లో..

## గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

» మెయిన్స్ పునః మూల్యాంకనం చేయండి
» కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించండి
» తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశం



2లో..

హైదరాబాద్,సెప్టెంబర్9 :
గ్రూప్-1 మూల్యాంకనం, ర్యాంకింగ్ లిస్ట్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మార్చి 10న ఇచ్చిన ఫలితాల ఆధారంగా ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. సంజయ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పునఃమూల్యాంకనం జరపాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. ఈ పక్రియను 8 నెలల్లోపు పూర్తిచేయాలని హైకోర్టు స్పష్టం చేసింది.

## కెసిఆర్ స్ఫూర్తితో జాగృతి పోరాటం

» అందరినీ కలుపుకుని సామాజిక తెలంగాణ కోసం పోరు
» జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకెళ్తామని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి ఆమె పూలమాల వేసి

02



మిగతాది 2లో

## గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి

» హైకోర్టు తీర్పు ఓ గుణపాఠం కావాలి » నిరుద్యోగులకు న్యాయం చేయాలి » హైకోర్టు తీర్పును స్వాగతించిన కెటిఆర్

# గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

మొదటిపేజీ తరువాయి

ఇలా చేయని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి వస్తుందని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.గ్రూప్-1మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని, పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ కొందరు.. ఇప్పటికే ఎంపిక ప్రక్రియ పూర్తయి ఉత్తర్వుల దశలో ఉన్న పరీక్షలను రద్దు చేయరాదంటూ ఎంపి-కై-న అభ్యర్థులు మరికొందరు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై జులై 7న న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు వాదనలు విన్నారు. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించారు. పునఃమూల్యాంకనం సాధ్యం కాకపోతే ఎనిమిది నెలల్లో మళ్లీ మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని స్పష్టం చేసింది. దీంతో ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన అభ్యర్థులకు చుక్కెదురైనట్లయింది. ఈ పిటీషన్లపై జూలై 7న వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసింది. 2023 అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 21 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆ పరీక్షల ఫలితాలను టీ-జీపీఎస్సీ ఈ ఏడాది మార్చి 10న విడుదల చేసింది. ఈ ఫలితాల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కులపై అనేక అనుమానాలు తలెత్తాయి. పరీక్షల్లో జెల్ పెన్నులు వాడటం, కోఠి మహిళా కాలేజీలో పరీక్ష రాసిన అభ్యర్థుల్లో ఎక్కువ మంది సెలెక్ట్ కావడం, తెలుగు మీడియం అభ్యర్థులు తక్కువగా ఎంపిక కావడం, కేవలం 2 సెంటర్ల నుంచే టాపర్లు ఉండటం తదితర అంశాలపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఈ వివాదంపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు తన తీర్పును వాయిదా వేస్తున్నట్టు- జూలై 7న ప్రకటించారు. తాజాగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రీవాల్యుయేషన్ జరిపించాలని టీ-జీపీఎస్సీని ఆదేశిస్తూ తీర్పునిచ్చారు.

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎన్నిక

మొదటిపేజీ తరువాయి

అధికార ఎన్డీయే కూటమి తరపు సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి నుంచి బి. సుదర్శన్ రెడ్డి పోటీలో ఉన్నారు. షెడ్యూల్ ప్రకారం.. మంగళవారం సాయంత్రం 5గంటలకు పోలింగ్ ముగిసింది.. సాయంత్రం 6 గంటలకు ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టారు. 96 శాతం మంది సభ్యులు ఓటు- హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల సంఘం పార్లమెంట్ భవనం లోపల పోలింగ్ బూత్‌లను ఏర్పాటు- చేసింది.లోక్‌సభ,రాజ్యసభ సభ్యులు తమ ఓటు- హక్కును వినియోగించుకున్నారు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకుంటుంది. బ్యాలెట్ రహస్య ఓటు- ద్వారా జరుగుతుంది.లెక్కింపు పూర్తయిన తర్వాత సాయంత్రం తర్వాత ఫలితాలు ప్రకటించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఓటింగ్ మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. ప్రధానిమోదీ మొదటి ఓటు- వేశారు. రహస్య బ్యాలెట్ విధానం ద్వారా నిర్వహించే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పార్లమెంటు- సభ్యులు పార్టీ విప్‌లకు కట్టు-బడి ఉండరు. ఎన్నికలకు ముందు బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ,కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు రెండూ తమ ఎంపీలతో ఈ ప్రక్రియ గురించి వారికి వివరించడానికి సమావేశాలు నిర్వహించి మాక్ పోల్స్ నిర్వహించాయి.

# రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పటిష్టం

మొదటిపేజీ తరువాయి

ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1% వృద్ధి సాధనకు కృషి చేయాలని అధికారులకు సూచించారు.

రాష్ట్ర ప్రణాళికా విభాగం అధికారులు ముఖ్యమంత్రికి తెలిపిన వివరాల ప్రకారం, 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రాష్ట్ర జీఎస్డీపీలో జాతీయ సగటును మించి 10.50% వృద్ధి నమోదైంది. దీని విలువ రూ.3,57,894 కోట్లుగా వెల్లడించారు. గత ఏడాది ఇదే కాలంలో రాష్ట్రంలో 9.58% వృద్ధి నమోదు కాగా, ఈ ఏడాది అది 10.50%కు పెరిగింది. దేశ జీడీపీ వృద్ధి రేటు 8.8%తో పోలిస్తే రాష్ట్రం గణనీయమైన ప్రగతిని సాధించడం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని రుజువు చేస్తుందని అధికారులు వివరించారు.

**రంగాల వారీగా వృద్ధి**

రాష్ట్ర జీఎస్డీపీ వృద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే, పరిశ్రమల శాఖలో 11.91%, సేవల రంగంలో 10.70%, వ్యవసాయ రంగంలో 9.60%, జీవీఏలో 10.76% వృద్ధి కనిపించింది.

వ్యవసాయం, అనుబంధ రంగాలు: పశుపోషణ ఉత్పత్తి విలువ రూ.46,751 కోట్లు (6.65% వృద్ధి), చేపల పెంపకం-ఆక్వాకల్చర్ రూ.32,110 కోట్లు (14.52% వృద్ధి), మాంసం ఉత్పత్తి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3.41 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది (8% వృద్ధి), గుడ్ల ఉత్పత్తి 62,157 లక్షల నుంచి 67,450 లక్షలకు పెరిగింది.

పరిశ్రమల రంగం: మైనింగ్-క్వారీయింగ్‌లో రూ.10,686 కోట్లు (43.54% వృద్ధి), తయారీ రంగం రూ.40,515 కోట్లు (9.93% వృద్ధి), నిర్మాణ రంగం రూ.31,550 కోట్లు (9.57% వృద్ధి). రోడ్ మెటల్, బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్ ఉత్పత్తి పెరిగింది.

సేవా రంగం: హోటళ్లు, రవాణా, పర్యాటక రంగం రూ.25,702 కోట్లు (17.92% వృద్ధి), రియల్ ఎస్టేట్, ప్రొఫెషనల్ సర్వీసులు రూ.34,324 కోట్లు (11.70% వృద్ధి). పర్యాటకులు 6.89 కోట్ల నుంచి 8.07 కోట్లకు పెరిగారు (17.08% వృద్ధి), విమాన ప్రయాణికులు 13.09 లక్షల నుంచి 15.85 లక్షలకు పెరిగారు (21.1% వృద్ధి).

**నిపుణులతో ప్రత్యేక అధ్యయనం:**

సుదీర్ఘ సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు వంటి అంశాలు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసుకునేందుకు నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం జరపాలని ఆయన సూచించారు. పర్యాటక రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08% పురోగతి సరిపోదని, 25% వృద్ధికి అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హోటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

# ఎసిబికి చిక్కిన మహిళా టౌన్ ప్లానింగ్ అధికారి

హైదరాబాద్ శివారులోని నర్సింగి మున్సిపాలిటీలో ఓ మహిళా అధికారి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న మణిహారిక మంగళవారం లంచం స్వీకరిస్తుండగా అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, ఓ బాధితుడికి చెందిన లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ దస్త్రాలపై సంతకం చేసేందుకు మణిహారిక రూ. 10 లక్షలు లంచం డిమాండ్ చేశారు.

# గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి

మొదటిపేజీ తరువాయి

నిరుద్యోగుల ఆరోపణలను, వారు లేవనెత్తిన అంశాలను పట్టించుకోకుండా మూర్ఖంగా ముందుకు పోయిందని కేటీఆర్ విమర్శించారు. నిరుద్యోగులు లేవనెత్తిన ఏ అంశాన్ని పట్టించుకోకుండా వారిపై కేసులు పెట్టి, అణచివేతకి, లాఠీఛార్జీలకి గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుకు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. ఈరోజు హైకోర్టు తీర్పుతో నిరుద్యోగులకు న్యాయం జరిగిందని, ఇది ముమ్మాటికీ గ్రూప్-1 బాధితుల అలుపెరగని పోరాటానికి దక్కిన గెలుపు అని ఆయన పేర్కొన్నారు.పరీక్షా కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్షా ఫలితాల్లోని అక్రమాల వంటి అనేక ఆరోపణలను, సాక్షాదారులను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పు ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతుందని కేటీఆర్ అన్నారు. లోపభూయిష్టమైన పద్ధతులతో పరీక్షలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటు-న్న రేవంత్ రెడ్డి, ఈ కోర్టు తీర్పునకు మీ సమాధానం ఏంటి? హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడిన మీ నిర్లక్ష్య వైఖరికి నేడు విద్యార్థులు నష్టపోతున్నారని ఆయన మండిపడ్డారు. గ్రూప్-1 పరీక్షల్లోని అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడిన బాధితులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉన్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. అత్యంత కీలకమైన గ్రూప్-1 ఉద్యోగాలను అంగట్లో సరుకు మాదిరిగా అమ్ముకోవాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల స్వార్థానికి హైకోర్టు తన తీర్పు ద్వారా అడ్డుకట్ట వేయడం చారిత్రక నిర్ణయమని ఆయన అన్నారు. 'ఎన్నికల ముందు, తర్వాత ఉత్త మాటలు చెప్పి నిరుద్యోగులను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ తీర్పు ద్వారా బుద్ధి కలగాలని కేటీఆర్ అన్నారు. ఇచ్చిన హామీల సంగతి దేవుడెరుగు, కనీసం ఉద్యోగాలను భర్తీ చేయడం, అక్రమాలు లేకుండా పరీక్షలను ఎలా నిర్వహించా లో కూడా చేతగాని ఈ ప్రభుత్వ అసమర్థతను రాష్ట్ర యువత, విద్యార్థులు గుర్తిస్తున్నారన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు 8 నెలలలోపు రీ-వాల్యుయేషన్ లేదా రీ-మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని కోరుతూ, తక్షణమే చర్యలు తీసుకోవాలని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో జరిగిన తప్పులకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అనవసర పట్టుదలకు పోకుండా హైకోర్టు లేవనెత్తిన అనేక లోపాలను దృష్టిలో ఉంచుకొని తీర్పును వెంటనే అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలి. ఈ అంశంలో విద్యార్థులు కోరుతున్న తీరుగా చర్యలు తీసుకోవాలని కేటీ-ఆర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మళ్లీ అప్పీళ్లు, కోర్టు కేసులు అంటూ యువతకు అన్యాయం చేయవద్దని కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. విద్యార్థులు డిమాండ్ చేస్తున్న తీరుగా వెంటనే గ్రూప్ వన్ పరీక్షలను తిరిగి నిర్వహించి వేగంగా పూర్తి చేయాలని కేటీఆర్ కోరారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి

మొదటిపేజీ తరువాయి

ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ ఆర్థిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, గత ప్రభుత్వం తీసుకున్న అధిక వడ్డీ రుణాలను రీస్ట్రక్చర్ చేయాలని, అలాగే, తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు తీసుకున్న అప్పులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ రుణాల చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటిని తిరిగి చెల్లించడానికి లోన్ రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యారంగం అభివృద్ధికి కేంద్రం అండగా నిలబడాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా, యంగ్ ఇండియా స్కూల్స్, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి ...30 వేల కోట్లు- మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే యంగ్ ఇండియా స్కూల్స్ పథకం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయని ఆయన తెలిపారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని, మొత్తం 2.70 లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో లబ్ధి పొందుతారని చెప్పారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ...21 వేల కోట్లు- ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతుల కల్పనకు ...9 వేల కోట్లు- అవసరమని సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు-, పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కూడా ఆయన కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

# కెసిఆర్ స్ఫూర్తితో జాగృతి పోరాటం

మొదటిపేజీ తరువాయి

బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగానూ అంజలి ఘటించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. ఉన్నతమైన ఆశయాలతో అడుగు వేయాలని ఆలోచిస్తున్నాం. ఉన్నతమైన లక్ష్యం దిశగా సంప్రదింపులు జరుగుతున్నాయి. సామాజిక తెలంగాణ సాధించే వరకు జాగృతి కార్యకర్తలు విశ్రమించబోరని అన్నారు. సామాజిక తెలంగాణ సాధన కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతాం. కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకెళ్తాం. కాళోజీ స్ఫూర్తితోనే అందరమూ పని చేశాం.. పని చేస్తాం. ఐలమ్మ స్ఫూర్తితో అందరూ విజృంభించి అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు.. మంగళవారం నాడు ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని జాగృతి ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి కవిత నివాళు లర్పించారు. ఇదే సమయంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి కూడా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత పలు కీలక వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం తెలంగాణ జాగృతి కృషి చేస్తుందన్నారు. ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు వస్తామని.. సామాజిక తెలంగాణ సాధించేవరకు జాగృతి కృషి చేస్తుందని చెప్పారు. అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకు జాగృతి కృషి చేస్తుందన్నారు. తెలంగాణ సాధనలో బొంత పురుగునైనా ముద్దాడుతానన్న కేసీఆర్ స్ఫూర్తితో ముందుకు పోతామని కవిత చెప్పుకొచ్చారు. లెఫ్ట్ టు- రైట్ అందర్నీ కలుపుకుని ముందుకు వెళతామన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం మూడోసారి వచ్చుంటే సామాజిక తెలంగాణ కోసం కృషి చేసేవారని కవిత పేర్కొన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకుని రాజకీయంగా ముందుకు వెళతామని స్పష్టం చేశారామె. ఇదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టుపైనా కీలక కామెంట్స్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్ నుంచే హైదరాబాద్‌కు తాగునీటి కోసం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారన్నారు. రూ. 1500 కోట్ల ప్రాజెక్టును రూ. 7,500 కోట్లకు పెంచారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల సొమ్మును మెగా కృష్ణా రెడ్డికి దోచి పెడుతున్నారంటూ కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. కుంభకోణంలో భాగంగానే ప్రాజెక్టు అంచనాలు పెంచారని ఆరోపించారు.ఉపరాష్ట్రపతి ఎన్నికపై జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డి గెలవాలని ఆకాంక్షించారు. ఉపరాష్ట్రపతి పదవికి సుదర్శన్ రెడ్డి వన్నె తెస్తారని పేర్కొన్నారు. రాజ్యాంగం పట్ల జస్టిస్ సుదర్శన్ రెడ్డికి అంకితభావం ఉందన్నారు.

# వ్యవసాయ రంగంపై వైకాపా దాష్టీకం

మొదటిపేజీ తరువాయి

వైకాపా పాలనలో రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అన్నదాతను మోసం చేశారని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా పర్యటనలో సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభా ప్రాంగణం వద్ద మంత్రి మీడియాతో మాట్లాడారు.

**అప్పుడు యూరియా సరఫరాలో అక్రమాలు**

వైకాపా ప్రభుత్వంలో యూరియా కొరతతో రైతులు క్యూలలో నిలబడి కన్నీళ్లు పెట్టుకున్నారని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కాగా, కూటమి ప్రభుత్వం ఇప్పటికే 6.75 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసిందని వివరించారు. ముఖ్యమంత్రి కృషి వల్ల కేంద్ర ప్రభుత్వం అదనంగా 49,367 మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి కేటాయించిందని, దీంతో యూరియా కొరత పూర్తిగా తీరిందని తెలిపారు. గతంలో 50 శాతం ప్రైవేటు డీలర్లు, 50 శాతం ప్రభుత్వ సంస్థల ద్వారా యూరియా అమ్మకాలు జరిగేవని, ఇప్పుడు 70 శాతం ప్రభుత్వం ద్వారా, 30 శాతం ప్రైవేటు డీలర్ల ద్వారా అమ్మకాలు ప్రారంభించామని అన్నారు. రైతు భరోసా కేంద్రాల సేవలను మెరుగుపరిచామని, వైకాపా హయాంలో ఏడాదికి రూ.255 కోట్ల విలువైన యూరియా అమ్మకాలు జరగ్గా, కూటమి ప్రభుత్వ హయాంలో రూ.292 కోట్ల విలువైన యూరియాను సరఫరా చేశామని చెప్పారు.

**విత్తనాలు, భీమా మోసాలు**

వైకాపా కాలంలో విత్తనాలు ఆలస్యంగా, తక్కువ నాణ్యతతో అందాయని మంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం రూ.130 కోట్లు ఖర్చు చేసి 7.37 లక్షల మంది రైతులకు రాయితీతో 4.08 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందించామన్నారు. వైకాపా హయాంలో పంటల భీమా పేరుతో రైతులను మోసం చేశారని, ప్రీమియం చెల్లింపులు చేయకుండా వదిలేశారని ధ్వజమెత్తారు. 2019 తర్వాత పంటల భీమా పూర్తిగా విఫలమైందని, 2018-19 తర్వాత ఏ రబీ సీజన్‌లో కూడా భీమా పరిహారం చెల్లించలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలిచి, సమయానికి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు.

**మద్దతు ధరల ఊసే లేదు**

గత ప్రభుత్వం 9 ఉద్యాన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించినా, ఒక్క కేజీ కూడా కొనుగోలు చేయలేదని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం టొమాటో ధర పడిపోయినప్పుడు 4,599 మెట్రిక్ టన్నుల పంటను కొనుగోలు చేసి రూ.11.25 కోట్లు రైతులకు చెల్లించామని తెలిపారు. టొమాటో, ఉల్లి, కోకో, తోతాపురి మామిడి, మిరప వంటి పంటలకు మద్దతు ధర ప్రకటించి, కొనుగోలు చేసిన వివరాలను ఆయన వివరించారు. రైతులను ఆదుకోవడానికి ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి, 2025-26 బడ్జెట్‌లో రూ.300 కోట్లు కేటాయించామన్నారు. అన్నదాత-సుఖీభవ పథకం కోసం బడ్జెట్‌లో రూ.6,300 కోట్లు కేటాయించి, మొదటి విడతగా రూ.7,000 చొప్పున రూ.3,174 కోట్లు చెల్లించామని తెలిపారు.

**పశు, మత్స్య రంగాలు నిర్వీర్యం**

వైకాపా ప్రభుత్వం పశుభీమా, పశు ఆరోగ్య శిబిరాలను పూర్తిగా నిలిపివేసి మూగజీవాల ఉసురు తీసిందని మంత్రి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం 13,957 పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించి, ఉచిత వైద్యం, మందులు సరఫరా చేసిందన్నారు. పశు భీమాలో రైతు 50% ప్రీమియం చెల్లిస్తే, 50% ప్రభుత్వం భరించేదని, ఇప్పుడు 85% ప్రభుత్వమే భరిస్తుందని, పశుభీమా పరిహారాన్ని రూ.37,500 నుంచి రూ.50,000కు పెంచామని వివరించారు. మత్స్యకారుల విషయంలో కూడా వైకాపా ప్రభుత్వం దెబ్బతీసిందని, కూటమి ప్రభుత్వం సముద్ర వేట నిషేధ కాల భృతిని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచి, అర్హులైన 1,21,433 మంది మత్స్యకారులకు రూ.242.8 కోట్లు చెల్లించిందని తెలిపారు.

# మార్క్సిస్ట్ మహోపాధ్యాయులు కామ్రేడ్ మావో కి విప్లవ జోహార్

- బిల్లా కంటి సూర్యం
- సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం సెప్టెంబర్ 9**



మహబూబాబాద్ జిల్లా లో ప్రపంచ కమ్యూనిస్టు యోధులు చైనా విప్లవ వచ్చే మా నాయకుడు కామ్రేడ్ మావో 49వ వర్ధంతి సందర్భంగా బయ్యారం మండల కేంద్రంలోని సిపిఎంఎల్ మాస్ లైన్ ఆఫీసులో మావో చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి కామ్రేడ్ బిల్లకంటీ సూర్యం మాట్లాడుతూ కామ్రేడ్ మావో చైనా విప్లవమును విజయవంతం చేయుటకు రష్యాతరహా విప్లవాన్ని ఎంచుకొన తరువాత ఆ దేశ నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా అధ్యయనం చేసి ముందుకు సాగాడని అన్నారు, గ్రామాలను విముక్తి చేసుకుంటూ చివరకు పట్టణాలు విముక్తి చేయడాన్ని నూతన ప్రజాస్వామిక విప్లవ సిద్ధాంతంతో దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పందా ద్వారా 1949లో విప్లవాని విజయవంతం చేసిన త్యాగధనుడు కామ్రేడ్ మావో అన్నారు విప్లవ విజయవంతం కోసం అనేక రచనలు చేసి కార్యకర్తలను కార్యముకులుగా తయారుచేసిన యోధుడు కామ్రేడ్ మావో అన్నారు విప్లవం విజయవంతమైన తర్వాత సంస్కృతికి ఉద్యమాన్ని నడిపించిన విప్లవ నాయకుడు అన్నారు మార్భిజం లేని విధానం వెలుగులో విప్లవానికి ముందుకు తీసుకుపోవాలన్నారు కామ్రేడ్ మావోకు విప్లవ జోహార్లు అర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కామ్రేడ్ ఉమ్మ గాని సత్యం నాయకులు జగ్గన్న జక్కుల యాకయ్య గుర్రం పూర్ణ, జల్లి వెంకన్న జానీ ,బత్తుల కృష్ణ ,రవి ఎల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు

# సింగరాపు సుశీల ఈ మందరం మొక్కలో జీవించి వుంటుంది......

- హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న...

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 9**



మహబూబాబాద్ జిల్లా వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మొగిలి చర్ల గ్రామంలో సింగరాపు సుశీల పెద్ద కర్మ రోజు సందర్భంగా వారి జ్ఞాపకార్ధంగా వారి కూతురు డాక్టర్ శోభారాణి అల్లుడు డాక్టర్. మాజీ వరంగల్ జడ్పీ చైర్మన్ సుదీర్ కుమార్.మనుమడు.మనుమారలుసుజాన్ కుమార్. డాక్టర్ సూకీర్తి. కోడలు కవితలకు మందరం మొక్కను బహుకరించిన ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ....... మన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు అమ్మ పేరుతో మొక్కలు పంపిణీ చేస్తూ.మొక్కలు నటుతున్నామని తెలిపారు అంతరించి పోతున్న జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు అన్నారు.ఇలాంటి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛంధ పాల్గొని మొక్కలు నాటలని తెలియజేస్తు రాబోయే భావి తరాలకు మన వంతు కర్తవ్యం గా చెయ్యవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో బట్టు దుర్గారావు. మోరే శ్రీనువాస్.బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాళోజి జయంతి వేడుకలు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 9**





మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఎన్టీఆర్ స్టేడియంలో కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉదయం ఏడు గంటలకు స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో కాళోజి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడినాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశమునకు అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా తక్కెళ్ళపల్లి రవీందర్ రావు శాసనమండలి సభ్యులు పాల్గొని మాట్లాడుతూ...... కాళోజీ నారాయణరావు జయంతి ,నా యొక్క జన్మదినము ఒకే రోజు అయినందుకు నేను గర్వపడుతున్నాను. సాధారణంగా నా ప్రతి పుట్టినరోజున మొదటగా కనిపించని దేవుళ్ళ కు ప్రార్థన చేసేవాడిని, కానీ ఈరోజు కాళోజీ వాకర్స్ అసోసియేషన్ వారు ఎన్టీఆర్ స్టేడియం కు అతిథులుగా హాజరు కావాలని పిలువగానే ,వచ్చి మొదటగా కాళోజీ కి నివాళులు అర్పిస్తున్నాను. కాళోజి తెలంగాణ కోసం జరిగిన అనేక ఉద్యమాలలో పాల్గొనటమే కాకుండా, తన సాహిత్యం ద్వారా తెలంగాణ ప్రజలను చైతన్యవంతం చేసిన గొప్ప ప్రజా కవి అని అన్నారు. సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ ............ ఎన్టీఆర్ స్టేడియం లో మౌలిక వసతులు కల్పించడానికి ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు కృషి చేస్తారని, వాకర్ మిత్రులకు ఇక్కడ అనేక ఇబ్బందులు ఉన్నాయని ఈ సందర్భంగా వాటిని తీర్చడానికి ఎమ్మెల్సీ గారు ప్రయత్నం చేయాలని కోరినారు . కాళోజీ జయంతిని పురస్కరించుకొని పాఠశాల స్థాయి , కళాశాల స్థాయిలలో ఉపన్యాసం మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఎమ్మెల్సీ సమక్షంలో ప్రధానం చేయడం జరిగింది.. ఇంకా ఈ సమావేశంలో అసోసియేషన్ గౌరవ సలహాదారులు మైస నాగయ్య, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య ,కోశాధికారి సోమ విష్ణు వర్ధన్, బాలికల కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం.హెల్త్ డిపార్ట్మెంట్ క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగ్రామ్ ఆఫీసర్ విజయ్ కుమార్,సిహెచ్ఓ తోట శ్రీనివాస్, మార్నేని వెంకన్న , ఎడ్ల వేణు , నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గారు ,పెద్ది వెంకన్న , కోట సుధాకర్, పరమాత్మ చారి, మధుసూదన్ రావు, గోనె శ్యాం రావు, రాచకొండ ఉపేందర్, కొడెం శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, మద్దెర్ల రాజన్న, శ్రీహరి, నేతుల వెంకన్న, తోలం వెంకటేశ్వర్లు, జి. వెంకటేశ్వర్లు, జగదీష్, దామోదర్ ,నరసింహ రావు, సజ్జన వెంకటేశ్వర్లు వీరేందర్, దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి , కోచ్ దాక్షి , తదితరులు పాల్గొన్నారు....

# ప్రజల్లో చైతన్యం నింపిన కాళోజీ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**జనసముద్రం న్యూస్ కరీంనగర్, సెప్టెంబర్ 9**



ప్రజాకవి కాళోజీ నారాయణరావు తన కవిత్వం, రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో పద్మవిభూషణ్, ప్రజాకవి కాళోజి నారాయణరావు 111వ జయంతి ఉత్సవాలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాళోజి తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని, ప్రజా అవసరాల కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు. తెలంగాణ భాష, సాహితీ సేవకు అంకితమయ్యారని,అణిచివేత, అన్యాయాలపై ధిక్కార స్వరం వినిపించారని అన్నారు. కాళోజి మార్గాన్ని అనుసరించి ప్రజలకు సేవ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ విద్యాలయం లో తెలంగాణ తెలుగు భాష దినోత్సవం.

- పాఠశాల వ్యవస్థాపకులు నడిపెల్లి ప్రభాకర్ రావు.

**జనసముద్రం న్యూస్ 10 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం.**






ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలోనీ విజ్ఞాన్ విద్యాలయంలో పాఠశాల వ్యవస్థాపకులు నడిపల్లి ప్రభాకర్ రావు మాట్లాడుతూ, తెలంగాణ తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ కవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ తెలుగు భాషను విజ్ఞాన్ విద్యాలయంలో విద్యార్థులచే ప్రదర్శించారు విద్యార్థులు తెలుగు భాషను సృష్టిస్తూ కాళోజి నారాయణరావు కవిత్వాలను తెలంగాణ మాండలికాన్ని తెలంగాణ అస్తత్వాన్ని అర్థమయ్యే విధంగా ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ పాఠశాల వ్యవస్థాపకులు నడిపెల్లి ప్రభాకర్ రావు, కరస్పాండెంట్ సుధీర్ రావు, షహనాజ్, రాశి, శ్వేత, ఆసిఫా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ లకు ఏమిచేసారని విజయోత్సవ సభ...

**మంచిర్యాల జనసముద్రం సెప్టెంబర్ 09**



బీసీలకు ఏమి చేసామని కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 15 న కామారెడ్డిలో బీసీల విజయోత్సవ సభను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ మంగళవారం రోజున నిర్వహించిన మీడియా ప్రకటనలో ప్రశ్నించారు.. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించి నెలలు గడుస్తున్నా కాలయాపన చేస్తూ కోర్టుల్లో నిలబడని జీవోలు ఇచ్చి, ఎవరైనా కోర్టుకు వెళితే ఉత్తర్వులు కొట్టి వేయడం ఖాయమని తెలిసి,మరోసారి బీసీలను మోసగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా విద్య,ఉద్యోగాల్లో కల్పించిన తర్వాతనే విజయోత్సవ సభ నిర్వహిస్తే బాగుంటుందని,బీసీ లను మభ్య పెట్టేందుకు మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ మరోసారి కొత్త డ్రామాలు ఆడుతుందని ఆయన విమర్శించారు.. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే సుప్రీంకోర్టు విధించిన 50 శాతం సీలింగ్ ప్రకారం పార్లమెంట్లో చట్ట సవరణ చేయవలసి ఉంటుంది,కాంగ్రెస్ పార్టీ ఆ వైపుగా ప్రయత్నాలు చేయకుండా అఖిలపక్షాన్ని ఏర్పాటు చేయకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయకుండా రాష్ట్రంలో హడావుడి చేసి జీవోల పేరుతో, పంచాయతీరాజ్ చట్ట సవరణతో ముందుకు వెళ్తే జరిగేది శూన్యమని బీసీలను మభ్య పెట్టేందుకు, మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అమలుకు యోగ్యం కానీ చర్యలు తీసుకుంటూ బీసీలకు ఏదో మేలు చేసినట్లుగా ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. ఈ పత్రిక సమావేశంలో బీసీ సమాజ్ జిల్లా నాయకులు బొల్లిశెట్టి లక్ష్మణ్,ఏదునూరి రమేష్,మంచర్ల సదానందం,ఆకుతోట పద్మదేవి,బీసీ సమాజ్ సీనియర్ నాయకులు పెద్దపల్లి సూరయ్య, గందే శ్రీ తిరుపతి, గుమ్ముల సుదర్శన్, కొండు రాజు,చెవుల సురేష్,బొట్ల లక్ష్మీనారాయణ, పెద్దపల్లి భీమయ్యలు పాల్గొన్నారు.

# తెలంగాణలో సమసమాజ స్థాపన కాళోజికి ఘనమైన నివాళి

- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 9**




మహబూబాబాద్ జిల్లా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కార్యాలయంలో కాళోజీ జయంతి వేడుకలను నిర్వహించనైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ మాట్లాడుతూ కాలోజీ నారాయణ రావు గొప్ప కవి , స్వాతంత్ర సమరయోధుడు ,సామాజిక సేవకుడని ఆయనను ప్రజలు ప్రజా కవిగా గౌరవంగా పిలిచారని ఆయన రచనలు సామాజిక చైతన్యాన్ని రగిలించేవి. సమానత్వం, మానవతా విలువలకు పునాది అని, తెలంగాణలో సమసమాజ స్థాపన వారికి ఘనమైన నివాళి అని అన్నారు. కాళోజి కవిత్వంలో తెలంగాణ భాష, సంస్కృతి, సాధారణ ప్రజల జీవితం సమస్యలు స్పష్టంగా కనిపిస్తాయి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన స్మారకార్థం కాళోజి నారాయణరావు విశ్వవిద్యాలయం( వైద్య విశ్వవిద్యాలయం, వరంగల్) ను స్థాపించింది అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ మహబూబాబాద్ మండల ప్రధాన కార్యదర్శి సారెడ్డి లింగారెడ్డి సిరోల్ మండల ప్రధాన కార్యదర్శి సజ్జనం విద్యాసాగర్ సురేష్ రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్లనే రాష్ట్రంలో ఎరువుల కొరత

- కేంద్రానికి వ్యతిరేకంగా ధర్నా లో దిష్టిబొమ్మ దహనం

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 9**



తెలంగాణ రైతులకు ఎరువులు సమయానికి అందకపోవడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వం కాదు, పూర్తిగా కేంద్ర ప్రభుత్వం బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వ్యవసాయ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ తెలిపారు. తెలంగాణలో ఎరువులు సకాలంలో అందించడంలో విఫలం అయినందుకు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మంగళవారం రోజున కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీగా వచ్చి తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు .అనంతరం వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా తెలంగాణకు సరిపడా ఎరువులు అందించ కుండా రైతులను దగా చేసిందని అన్నారు. ముఖ్యమంత్రి మంత్రులు అనేకసార్లు కేంద్రాన్ని కోరినా రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు ఇవ్వలేదని తెలిపారు.రైతు అన్నదాతలకు హామీ మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ మీ వెంటే ఉంటుందని మీకు అవసరమైన ఎరువులు సమయానికి అందేలా పోరాటం చేస్తుంది అని హామీ ఇచ్చారు.రైతు సమస్యల విషయంలో మేము ఎప్పుడూ రాజీపడము మా పోరాటం కొనసాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్

**జగిత్యాల సెప్టెంబర్ 09 జన సముద్రం జిల్లా స్టాఫర్**



తేదీ: 13-09-2025 నాడు జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీపడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు,కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు,బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్ కేసులో,డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని జిల్లా ఎస్పీ సూచించారు.రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని సమయాన్ని ,డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు,కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు.

# ఒమేగా సుశృత క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్ 9**



ఓమేగా సుశ్రుత క్యాన్సర్ హాస్పిటల్, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో తిమ్మాపూర్ గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. శిబిరంలో పాంప్సయర్, 7-8, మామోగ్రాఫీ పరీక్షలను నిర్వహించడం జరిగింది. వైద్య శిబిరంలో 490కి పైగా రోగులకు పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను పంపిణి చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో ఒమేగా సుశ్రుత క్యాన్సర్ హాస్పిటల్ సిబ్బంది, తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ధర్నా రాస్తారోకో కార్యక్రమం కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్.

- ఎల్కతుర్తి మండలం ఇప్పటికే దాదాపు 14 మెట్రిక్ టన్నుల యూరియా అందింది.
- దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.
- విశ్వ గురువు భారత ప్రధాన మంత్రిగారి దిష్టిబొమ్మ దహనం చేసారు.
- నరేంద్ర మోడీ భారతీయ వారసుడైనందుకా దిష్టిబొమ్మ దహనం చేసింద్రు.
- రాహుల్ ఇటలీ వారసుడు కానందుకు దిష్టిబొమ్మను దహనం చేయలేదు.
- ఆత్మీయ భరోసా గృహలక్ష్మి 2500 ఏవి ?.
- ఎల్కతుర్తి మండలం లో మీరు చేసిన అభివృద్ధి ఏంది ?
- ఐఐటీని పక్క జిల్లాకు పంపడమా ?
- ఎల్కతుర్తి సర్కిల్ లో లైట్లు లేకుండా చిమ్మ చీకట్లేనా ?
- ప్రజలను రవాణాకు ఇబ్బంది గురిచేయడమా ?
- బిజెపి మండల అధ్యక్షులు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్.



**జనసముద్రం న్యూస్ 10 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండలం కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన 06 గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైందని మండల కేంద్రంలో మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఎన్నికల సమయంలో దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ముఖం చాటిస్తున్న కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్ అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక భారతదేశ ప్రధానమంత్రి దిష్టిబొమ్మను దహనం చేయడం మీయొక్క అక్కసుకు నిదర్శనం. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతీయ వారసుడైనందుకు మీరు దిష్టిబొమ్మ దహనం చేసింద్రు ఇటలీ వారసుడు కానందుకు దిష్టిబొమ్మను దహనం చేసిల్ల. మీరు చేసిన పనికి యావత్తు భారతదేశన్ని అవమానించినట్టు ప్రపంచంలో ఏక్కడికి వెళ్లిన విశ్వ గురువు అని పేరు తెచ్చుకున్న మన భారత ప్రధాన మంత్రిగారి దిష్టిబొమ్మ దహనం చేయడం అంటే భారతదేశ పరువును కూడా మీరు దహనం చేసినట్టు. ఇవాళ ఇంత నిచనికి దిగజారిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం ప్రజలు చెబుతారు అధికారంలో ఉన్న మీరు ఎల్కతుర్తి మండలం లో మీరు చేసిన అభివృద్ధి ఏంది ఐఐటీని పక్క జిల్లాకు పంపడమా ? కూడా చేసిన అభివృద్ధిని మీరు చేసిన అభివృద్ధిగా చూపెట్టుకొని ఇప్పటివరకు లైట్లు వెలగకుండా చిమ్మ చీకట్లో ప్రజలను రవాణాకు ఇబ్బంది గురిచేయడమా ? ఆరు గ్యారంటీలు ఇచ్చి ఇప్పటికి రెండు సంవత్సరాలు దగ్గరకు వచ్చినప్పటికీ మీరు నెరవేర్చిన హామీలు ఏవి ?రైతుబంధు ఎక్కడ ఎంతమందికి వచ్చినవి రైతుబంధు రుణమాఫీ ఎంత మందికి అయింది వడ్లకు మద్దతు ధర 500 రూపాయలు ఎక్కడ పోయింది ఆత్మీయ భరోసా గృహలక్ష్మి 2500 ఏవి యూరియా లేని సమస్యను మీరు సమస్యగా చూపెట్టే ఏకైక సమస్య యూరియా అని చెప్పే మీరు హన్మకొండ జిల్లాలోనే అత్యధికంగా యూరియా దిగుమతి చేయబడిన మండలం అని ఎల్కతుర్తి మండలం ఇప్పటికే దాదాపు 14 మెట్రిక్ టన్నుల యూరియా మనం పంచడం జరిగింది పోయిన వర్షాకాలం పంటతో పోల్చుకుంటే ఈసారి వర్షాకాలం పంటలకు యూరియా ఎక్కువ అందించినాము. అయినా కూడా సమస్య ఎక్కడ ఏర్పడుతుంది. ప్రతి రైతుకు యూరియా అందుబాటులో ఉంది అందుతుంది కొంతమంది దళారులే కావచ్చు రైతులు కాకపోయినా కూడా బ్లాక్ మూల మార్కెట్లో అమ్ముకోవడం కోసం బస్తాలు తీసుకుపోయిన వాళ్ళ వల్లే కావచ్చు కొన్ని అవకతవకల వల్ల సమస్య ఏర్పడింది అంతే తప్ప కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే వాటాలో ఎప్పుడు కూడా తగ్గలేదు మీరు ఇచ్చే నివేదిక కరెక్టు ఉంటే ఇవాళ సమస్య రాకపోతుండే కదా మీరు నివేదిక ఇవ్వడములో విఫలమై కేంద్ర ప్రభుత్వాన్ని నిందిస్తే ఎలా రాష్ట్రంలో అన్ని జిల్లాలకి వారి వారి యొక్క ఎమ్మెల్యేలు కావచ్చు వారి వారి యొక్క అధికార ప్రభుత్వ రాజకీయ నాయకులు కావచ్చు అన్ని జిల్లాల్లో వాళ్లకు అందే మోతాదుకన్న ఎక్కువ మోతాదులో తీసుకున్నారు మరి మన మండలానికి మన జిల్లాకు ఒక మంత్రి ఉన్నారు కదా మన నియోజకవర్గానికి ఎందుకు తీసుకురాలేకపోయారు. మనకు వచ్చే యూరియా ఎందుకు తక్కువ వస్తుంది ఎవరి నిర్లక్ష్యం వల్ల తక్కువ వస్తుంది ఎవరు పట్టించుకుంటలేరు కేంద్ర ప్రభుత్వమా రాష్ట్ర ప్రభుత్వమా అసలు హుస్నాబాద్ ఎల్కతుర్తి మండలాన్ని పట్టించుకునే టైం లేదు ఆ టైం లేక భారతదేశ ప్రధానమంత్రిగా దిష్టిబొమ్మ దహన చేయడం మీ యొక్క పైశాచిక ఆనందానికి నిదర్శనం. వ్యవసాయ అధికారుల రిపోర్ట్ చూడండి ఒకసారి అన్ని జిల్లాల్లో యూరియా ఎంత అంది మన జిల్లాకు యూరి ఎంత అందింది మన మండలానికి యూరియా ఎంత మీరు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన యూరియాని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే యూరియాని మన మండలానికి తేవడంలో విఫలమయరు మీరు విఫలమై కేంద్రాన్ని తప్పుపడితే ఎలా అభివృద్ధి అంటే కేంద్ర ప్రభుత్వం చేస్తుంది. ఇప్పటివరకు కూడా ప్రతి గ్రామపంచాయతీలో నిదులు ఇస్తున్నది కేంద్ర ప్రభుత్వం అన్న గరీబ్ యోజనా కింద సన్నబియమిస్తున్నది కేంద్ర ప్రభుత్వం ఆవాస యోజన కింద ఇళ్లకు డబ్బులు మీతో పాటు వాటా ఇస్తున్నది కేంద్ర ప్రభుత్వం సోలార్ సబ్సిడీ ఇచ్చి సోలార్ చేస్తున్నది కేంద్ర ప్రభుత్వం రైతులకు కిసాన్ సంబంధించిన డబ్బులు ఇస్తున్నది కేంద్ర ప్రభుత్వం ఇలా చెప్పుకుంటూ పోతే కేంద్ర ప్రభుత్వం చేసే అభివృద్ధి తప్ప రాష్ట్రంలో రాష్ట్ర అభివృద్ధి చేసింది ఎక్కడుందో ఒకసారి నా ప్రశ్నకు సమాధానం చెప్పండి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చేసే అభివృద్ధిని గుర్తుంచుకోండి రాబోయే కాలంలో మీకు తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు మీరు వేసే ఈ దొంగ నాటకాలకు ఈ దొంగ సభలకు మూకుమ్మడిగా శాశ్వతమైన ముగింపు ఇవ్వడానికి ప్రజలు త్వరలోనే ఎన్నికలలో గుణపాఠం నేర్పుతారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, జనగాని కిష్టయ్య, ముష్కే వెంకటేష్ యాదవ్,ఆడెపు శ్రీ వర్ధన్, చిదురాల వెంకటేష్, పల్లెపాటి మధుకర్, నాంపల్లి అశోక్ ,పెరుగు మధు, కోడెం రమేష్, పుట్ట కనకయ్య.ఠాకూర్ సామ్సంగ్, మాజీ సర్పంచులు సామల సురేష్ రెడ్డి,చల్ల రవీందర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ మంతుర్తి సమ్మయ్య,పోలు కోటేశ్వర్,ఎర్రగోళ్ల రాజు, కనుకుంట్ల రమణ చారి,రాజేందర్, తోట మల్లయ్య, ఉడుత నాగరాజు, సింగర బోయిన రాజు,సల్వాల కిరణ్, దేవులపల్లి కృష్ణంరాజు,చిర్ర శ్రీనివాస్,ఉడుత సూర్యనారాయణ, లక్ష్మణ్ రెడ్డి, చదిరం రాకేష్,అంబిరి శ్రీనివాస్, ఎడ్ల రగోతంరెడ్డి, మద్దే బోయిన అనిల్, బచ్చు శ్రీకాంత్, సిహెచ్ రంజిత్, పోలు శివసేన, నాంపల్లి కమల్,తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి ప్రజ్వలనచేసి కళా ఉత్సవం ప్రారంభం.

- మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ.
- విజేతలు ఈనెల 12 జిల్లా కళాఉత్సవ్ పోటీలకు హాజరు కావలి.



**జనసముద్రం న్యూస్ 10 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం.**



ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎం ఆర్ సి కార్యాలయంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆరు అంశాల్లో విద్యార్థులకు కళా ఉత్సవం పోటీలు నిర్వహించారు మంగళవారం ఉత్సాహంగా జరిగిన ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు మండల స్థాయి కళా ఉత్సవాలు ఎంతోగానో ఉపయోగ పడతాయన్నారు. వోకల్ మ్యూజిక్ సోలో, వోకల్ మ్యూజిక్ గ్రూప్, డాన్స్ సోలో, డాన్స్ గ్రూప్, విజువల్ ఆర్ట్స్ సోలో,విజువల్ ఆర్ట్స్ గ్రూప్, మరియు ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్ గ్రూప్ పోటీల్లో 53 మంది విద్యార్థులు పాల్గొని తమప్రతిభను చాటుకున్నారు. విజేతలు అందరూ ఈనెల 12వ తేదీన జిల్లా స్థాయిలో జరుగు కళా ఉత్సవ్ పోటీలకు హాజరుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా దామెర ఉన్నత పాఠశాల బాలురు బాలికలు రమణారెడ్డి సదానందం వ్యవహరించారు. కాంప్లెక్స్ హెచ్ఎం దుర్గాభవాని, వివిధ పాఠశాలల గైడ్ టీచర్స్ ఎంఆర్సి స్టాఫ్ పాల్గొన్నారు.

# నాగార్జున పాల డైరీ ఔదార్యం



**జనసముద్రం హుజురాబాద్ సెప్టెంబర్ 9**

హుజురాబాద్ లోని నాగార్జున డైరీ లో పాల వాహనం నడుపుతూ ఇటీవల విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు మృతి చెందిన వంకాయగూడెం గ్రామానికి చెందిన మూల రాకేష్ కుమార్తె అయిన మూల శాన్వి పేరుపైన నాగార్జున డైరీ యాజమాన్యం 1,50,000 రూపాయలు తాడికల్ పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి ఇవ్వడం జరిగింది. ఇట్టి పత్రాలను స్వీకరించినా అతని భార్య లావణ్య ఆమె తల్లిదండ్రులు రాకేష్ తల్లిదండ్రులు కన్నీటి పర్యాంతంతో మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరి ప్రభాకర్ రావు కి మరియు అందుకు కృషి చేసిన ఏజీఎం ఆకునూరి సుధాకర్ సిసిఎం మల్లారెడ్డి సూపర్వైజర్ నరేష్ గార్లకుకృతజ్ఞతలు తెలియజేశారు..

# మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు- ఎకరానికి లక్షన్నర ఆదాయం.



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 9**

మహబూబాబాద్, జిల్లా నెల్లికుదురు మండలం ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న మహబూబాబాద్, నెల్లికుదురు మండలాల్లో పంటలను పరిశీలించి జిల్లా లో రైతు లు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేస్తూ ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారన్నారు. జిల్లా లో అన్ని మండలాల్లో ఆయిల్ పామ్ సాగు, పండ్ల తోటలు, కూరగాయలు, మల్బరీ,పూలు, మునగ మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేస్తున్నారు. రైతుల కు పలు సూచనలు చేసి, ఆయిల్ పామ్,కూరగాయలు, పండ్లు, పూలు, మునగ , మల్బరీ వంటి పంటలు సాగు చేయాలని, ప్రభుత్వ ప్రోత్సాహక రాయితీలు పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్షేత్ర సందర్శన లో రైతు లు జి. రమేష్, డి. బాలు, జి. నరేష్, యాకన్న , భిక్షం, పద్మ మరియు ఫీల్డ్ అధికారులు జి . కిషోర్, జి .నర్మద, ఏ. రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 10**

కూకట్పల్లి హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ హైటెన్షన్ లైన్ సి సి రోడ్ పనులు మొదలవుతున్న సందర్భంగా ట్రాఫిక్ సిఐ . జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించిన హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు . ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ, ఆదిత్య నగర్ హైటెన్షన్ లైన్ సి సి రోడ్ పనులు మొదలవుతున్న సందర్భంగా అధికారులతో కలసి కరెంట్ పోల్స్, ట్రాఫిక్ డిపార్ట్మెంట్ వారి పర్మిషన్, తదితర విషయాల మీద అధికారులతో కలసి పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది అని, అలానే, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మరియు మా దృష్టికి వచ్చిన సమస్యలను



పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని నార్నె శ్రీనివాసరావు తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని నార్నె శ్రీనివాసరావు పేర్కొన్నారు. అలానే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని నార్నె శ్రీనివాసరావు చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ జానయ్య , జిహెచ్ఎంసి ఏఈ రాజీవ్ , వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలందరూ సురక్షితంగా ఉన్నారు

- మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9:**

జిల్లాలోని హాజీపూర్ మండలం చందనాపూర్ లో గల తెలంగాణ రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులందరూ సురక్షితంగా ఉన్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత ఒక ప్రకటనలో తెలిపారు. దోమల నివారణలో భాగంగా పాఠశాల తరగతి గదులలో పిచికారి చేసిన దోమల మందు కారణంగా పాఠశాలలో 6, 7, 8 తరగతులు చదువుతున్న కొంతమంది విద్యార్థులకు అలెర్జీ వచ్చిందని, వారిని సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించి మంగళవారం రోజున ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేయడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న పిల్లల వైద్య నిపుణులతో మాట్లాడి పిల్లలకు వైద్య సేవలు అందించడం జరిగిందని, వారిలో ఒక విద్యార్థికి కళ్ళలో మంటలు ఉన్నందున చికిత్స అందించడం జరిగిందని, ప్రస్తుతం పిల్లలందరి ఆరోగ్యం సురక్షితంగా ఉందని తెలిపారు.

# విజ్ఞాన్ వోకేషనల్ జూనియర్ కళాశాల స్వాగత వేడుకలు

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

వైయస్సార్ ఫంక్షన్ హాల్ లో విజ్ఞాన్ వోకేషనల్ జూనియర్ కళాశాల స్వాగత వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విజ్ఞాన్ వోకేషనల్ జూనియర్ కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ కరస్పాండెంట్ మల్లికార్జున ప్రిన్సిపల్ బర్ల బిక్షం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు రాష్ట్రస్థాయి జిల్లా సాధిస్తుందని అన్నారు. ఇష్టపడి చదవాలని ఇష్టపడి చదివితే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చునని అన్నారు. కరస్పాండెంట్ మల్లికార్జున్ మాట్లాడుతూ విద్యార్థుల లో ఉన్న







సృజనాత్మకతను వెలికి తీసి చదువుపై దృష్టి పెట్టాలన్నారు. ప్రిన్సిపాల్ బర్ల బిక్షం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే మా రికార్డులను మేమే బద్దలు కొడుతున్నామని ఒకేషనల్ విద్యలో విజ్ఞాన్ కి ఎవరూ సాటి రారని అన్నారు. ప్రత్యేక ఆహ్వానితులు పూర్వ విద్యార్థి సినీ నటుడు సురుపంగ గణేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారి యొక్క లక్ష్యసాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఉర్రూతలు ఊగించాయి. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ కొరటికంటి శ్రీధర్ తోపాటు వైస్ ప్రిన్సిపల్ నరసింహ అధ్యాపకులు, వెంకటేష్, చైతన్య వెంకటేశ్వర్లు నాన్ టీచింగ్ స్టాఫ్ కావ్య, ఉమా మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మాజీ మంత్రి మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ నాయకులు




**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.09) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**

మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి జన్మదిన సందర్భంగా తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనం ముగించుకొని,శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న మాజీ మంత్రి,మేడ్చల్ నియోజవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి స్వాగతం పలికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఘట్కేసర్ మండల బిఆర్ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మండల పార్టీ అధ్యక్షులు నాగులపల్లి రమేష్,ఉపాధ్యక్షులు ఫుల్కంటి రాజశేఖర్ రెడ్డి,కొర్రెముల మాజీ వార్డు సభ్యులు దుర్గరాజు గౌడ్,నాయకులు కోళ్ల యాదగిరి,పస్మల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ రైల్వే వంతెన పనులు వేగవంతం చేయుటకు అందరూ కృషి చేయాలి

- మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.09) జనసముద్రం న్యూస్





ఘట్కేసర్ మున్సిపల్ పరిధి రైల్వే వంతెన నిర్మాణంలో పనులు వేగవంతం చేసేందుకు అదేవిదంగా కోర్టులో ఉన్న 11 మందికి టిడిఆర్ ఇప్పించేందుకు కృషి చేస్తామని మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,ముందుగా మా మాట విని రైల్వే వంతెన నిర్మాణంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ఇండ్లను కూల్చి,రైల్వే వంతెన నిర్మాణానికి కృషి చేసిన వారు కొమ్మిడి సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రాం రెడ్డి,సత్యనారాయణ,నర్సింహా రెడ్డి ముందుగా వారికి సన్మానం చేస్తూ కృతజ్ఞతలు తెలుపుతూ,మిగతా వాళ్ళకి కూడా త్వరలో టిడిఆర్ తీసుకోని,వారి ఇండ్లు కూడా ఇండ్లు రైల్వే వంతెన నిర్మాణనికి కృషి చేయాలనీ కోరారు.ఘటకేసర్ మున్సిపాలిటీ ప్రజలకు 18 ఏళ్ల కల నెరవేరనుంది మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మరియు మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ చేసిన మా కల ఫలించనుంది.స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారి ఇండ్లు కూల్చివేతలు మొదలు పెట్టిన ప్రజలు ఘట్కేసర్ పట్టణ మరియు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజల సమస్యలకు ఎట్టకేలకు పరిష్కారం లకబిస్తుంది అని,రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగించిన,రహదారి ఇరుకుదనంపై గత పదిహేనేళ్లుగా స్థానికుల నుంచి వినిపిస్తున్న డిమాండ్లను ఒప్పుకొని,రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం చేస్తామని,పట్టణ అభివృద్ధి పరంగా కీలకంగా భావిస్తున్న ఈ ప్రాజెక్టుతో ఘట్కేసర్ కు కొత్త రూపురేఖలు లభించనున్నాయి.ప్రజల సహకారం ఆదర్శప్రాయంగా రోడ్డు విస్తరణలో భాగంగా అనేక ఇళ్ళు,వ్యాపార సముదాయాల ముందు భాగాలను తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది.అయితే ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ఇళ్లలోని,దుకాణాల్లోని భాగాలను కూల్చివేసి పట్టణాభివృద్ధికి సహకరించారు.అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజా సహకారం ఎంత ముఖ్యమో ఘట్కేసర్ ప్రజలు చూపించారు.ఏళ్ల తరబడి రోడ్డు ఇరుకుగా ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.రాకపోకలు సక్రమంగా సాగకపోవడంతో వ్యాపారాలు,రోజువారి జీవన శైలీ అంతరాయానికి గురయ్యాయి.ఇప్పుడు రహదారి విస్తరణ ద్వారా అభివృద్ధి దిశగా ఘట్కేసర్ ముందడుగు వేసేందుకు కృషి చేసిన తోటకూర వజ్రెష్ యాదవ్,మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ చేసిన కృషికి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ పనికి సహకరించిన ప్రజలకూ, అధికారులకూ, ప్రత్రిక సోదరులకు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుగురి మచ్చేందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,సీనియర్ నాయకులు మారం లక్ష్మ రెడ్డి,మాజీ బ్యాంక్ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి,డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు,మాజీ ఆలయం చైర్మన్ చిత్తరి యాదవ్ ,ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,మైనార్టీ అధ్యక్షులు ఫరూక్,మాజీ వార్డు సభ్యులు సల్లూరి నర్సింగ్ రావు,ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీను,ఎస్టి సెల్ సురేష్ నాయక్,యూత్ అధ్యక్షులు బొక్క సంజీవ్ రెడ్డి,నాయకులు ఖయ్యూం,రఫిక్,గోదా గణేష్ యాదవ్,బొక్క సత్తి రెడ్డి,తోక రాజు,మనుక కుమార్,కడుపోల్ల రాజు,సల్మాన్ రాజు,వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ దంపతుల ప్రత్యేక పూజలు...

జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం( సెప్టెంబర్ 9)



ఈ సందర్భంగా ఆలయానికి కుటుంబ సమేతం విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలతో దంపతులను సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ఈవో,ఏవో, అర్చకులు, మరియు నాయకులు, తదితరులు ఉన్నారు

# ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిది... పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య

జనసముద్రం న్యూస్ : సెప్టెంబర్ 9 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )





ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిదని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య అన్నారు. మంగళవారం పెద్దపల్లి ఆర్డిఓ బి. గంగయ్య తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి మాట్లాడుతూ, సామాజిక సమస్యలపై నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా స్పందించే వ్యక్తిత్వం కాళోజీది అన్నారు. సత్యాగ్రహ మహోద్యమంలో పాల్గొని పిన్న వయసులోనే జైలు జీవితం గడిపారని .తెలిపారు. విద్యార్థి దశ నుండే నిజాం ప్రభుత్వం నిషేదాజ్ఞలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప నాయకులు కాళోజి అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తక్కెళ్ళపల్లి రవీందర్ రావు చేతుల మీదుగా "నిక్షయ్ మిత్ర" సర్టిఫికెట్స్ పంపిణీ కార్యక్రమం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 9



మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఎన్టీఆర్ స్టేడియం లో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్స్" అందించిన, కాలోజీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు కాళోజీ జయంతి" సందర్భంగా "నిక్షయ మిత్ర" పత్రాలను శాసనమండలి సభ్యులు తక్కెళపల్లి రవీందర్ రావు అందించారు. ఎన్టీఆర్ స్టేడియంలో కాళోజి నారాయణ జయంతి కార్యక్రమం లో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో శాసన మండలి సభ్యులు తక్కెళ్ళపల్లి రవీంద్రరావు మాట్లాడుతూ, క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు అందించిన కాళోజి వాకర్స్ సభ్యులను అభినందించారు. సమాజంలో సమస్యలు గుర్తించి సమాజ సేవ చేస్తున్న కాళోజీ వాకర్స్ సభ్యులని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. క్షయ వ్యాధిగ్రస్తులు ఆరు నెలలు క్రమం తప్ప కుండ మందులు వాడటం, సరైన అవగాహనా కలిగి ఉంటే క్షయ వ్యాధిని నిర్మూలించ వచ్చని తెలిపారు. వీటితోపాటు న్యూట్రిషన్ ఆహారం తీసుకున్నట్లయితే ఆరోగ్యానికి మంచి జరుగుతుంది సూచించారు. ఈ కార్యక్రమం లో క్షయ వ్యాధి ప్రోగ్రామ్ అధికారి డా. విజయ్ కుమార్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మాజీ కౌన్సిలర్ ఎడ్ల వేణు, కాళోజి వాకర్స్ సభ్యులు": డోలి సత్యనారాయణ, పట్టాభి, లక్ష్మయ్య, సోమా విష్ణువర్ధన్, మైస నాగయ్య, ఆరోగ్య శాఖ సిబ్బంది తోట శ్రీను, వంగ అశోక్, అక్బర్ పాషా, తదితరులు పాల్గొన్నారు

# మధర్ థెరిస్సా సేవాసదనం కేంద్రం మరియు ఆదరణ ఫౌండేషన్ నందు ఘనంగా కోట కియాన్ జాయ్ పుట్టినరోజు వేడుకలు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర 09,



ఇల్లూరు వాస్తవ్యులు కోట వరుణ్,సుమతి గార్ల కుమారుడు కోట కియన్ జాయ్ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ చేసినారు. కియాన్ జాయ్ నీకు పుట్టినరోజు శుభాకాంక్షలు, నీవు ఇలాంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉంటూ నీవు స్టడీస్ లో మంచి ఉత్తీర్ణత సాధిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ మానసిక దివ్యాంగ పిల్లలు తరపున దేవుని ప్రార్థిస్తున్నాము వరుణ్ సుమతి గారు మీ బాబు పుట్టినరోజును మానసిక దివ్యాంగ పిల్లలతో పంచుకోవాలని వారికి అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు. మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం మరియు ఆదరణ ఫౌండేషన్, మధిర. 8328226423 ,

# ఘనంగా మాజీమంత్రి మల్లారెడ్డి జన్మదిన వేడుకలు

- మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి
- నీలిమ హాస్పిటల్ లో పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.09) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-





ఘనంగా మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించామని బోయపల్లి కొండారెడ్డి అన్నారు.పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ బ్రిడ్జి వద్ద పోచారం మున్సిపల్ భారత్ రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చమకూర మల్లా రెడ్డి జన్మదిన వేడుకలు.మంగళ వారం రోజున పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ బ్రిడ్జి వద్ద పోచారం మున్సిపల్ భారత్ రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చమకూర మల్లా రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి.కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు.పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో నీలిమ హాస్పిటల్ లో పండ్లు బ్రెడ్డు ప్యాకెట్లను పంచి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బోయపల్లి కొండల్ రెడ్డి మాట్లాడుతూ మాజీమంత్రి చామకూర మల్లారెడ్డి సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అన్నారు.రానున్న రోజులలో మరెన్నో ఉన్నత పదవులు రావాలని మనసారా కోరుకుంటున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అద్యక్షులు మందాడి సురేందర్ రెడ్డి,కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్,మాజీ వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్,మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయి రెడ్డి, మెట్టు బాల్ రెడ్డి,బెజ్జంకి హరిప్రసాద్ రావు, సుర్వి రవీందర్ గౌడ్, నాయకులు సత్తి రెడ్డి,సుర్వి శ్రీనివాస్ గౌడ్, అబ్బావతి నర్సింహా,మోటుపల్లి శ్రీనివాస్, బైరా ఐలయ్య,అక్రమ్ అలీ,దాసరి శంకర్,జితేందర్ నాయక్,కె ఎం రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,సామల సందీప్ రెడ్డి,పయ్యావుల లక్ష్మీ,నరేందర్, కొమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,జవాజి అశోక్, రాఘవేందర్ రెడ్డి,కొమ్ముల ప్రశాంత్, ప్రవీణ్, ఉపేందర్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సంక్షేమశాఖ మంత్రిని కలిసిన జగిత్యాల శాసన సభ్యులు

జగిత్యాల సెప్టెంబర్ 09 జన సముద్రం జిల్లా ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని వారి ఛాంబర్ లో కలిసి జగిత్యాల నియోజకవర్గ పరిధిలో ఎస్సీ,ఎస్టీ మైనార్టీ వెనకబడిన ప్రజలు నివాస ప్రాంతాల అభివృద్ధి కి రోడ్లు, సంఘ భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని,ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకులాల కు,ఎస్సీ, ఎస్టీ తాండాల పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించిన మంత్రి నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# వడాయిగూడెం గ్రామంలో ఫీవర్ సర్వే క్యాంప్

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.09) జనసముద్రం న్యూస్



భువనగిరి మండలం బొల్లెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వడాయిగూడం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే చేసి ఫీవర్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.ఇందులో 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా ఇందులో 25 మందికి ఆర్ టి డి కిట్స్(మలేరియా,డెంగ్యూ) ద్వారా పరీక్షలు నిర్వహించగా అన్ని నెగటివ్ రిజల్ట్ వచ్చాయి.కాగా ఇందులో 10 మందికి సాధారణ జ్వరాలు ఉండగా వారందరికీ ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది.గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి పారిశుధ్య పనులు చేపట్టారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి యామిని మాట్లాడుతూ ప్రజలందరు వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత గురించి హెల్త్ ఎడ్యుకేషన్ ఇవ్వడం జరిగింది. అనంతరం దోమలు రాకుండా పిచ్చికారి చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ మురళీమోహన్, సి హెచ్ ఓ రమాదేవి ,రేణుక, పూవనేశ్వరి, ఉమాదేవి, గ్రామ కార్యదర్శి ఆమని మరియు ఆశలు పాల్గొన్నారు.

# పీజీ ఎంట్రన్స్ – సిపిజెట్ ఫలితాల్లో జాగృతి విద్యార్థుల ప్రతిభ

- విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.09) జనసముద్రం న్యూస్



భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు పీజీ ఎంట్రెన్స్ ఫలితాలలో కే మనీషా (హ.టి నెం.51080280230),ఎం.కామ్ ఫలితాల్లో స్టేట్ 26 ర్యాంక్ మరియు నారముల సౌమ్య (హ.టి నెం.62095770177) ఎం ఎస్సి కెమిస్ట్రీ విభాగంలో 197 ర్యాంక్ సాధించారు.ఈ సందర్భంగా కళాశాల ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపల్ సింగనబోయిన మల్లేశం మరియు వైస్ ప్రిన్సిపల్ ఏ మణిపాల్ రెడ్డి ర్యాంకులు సాధించిన విద్యార్థులను శాలువా మరియు మెడల్స్ తో అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వని "కాళోజి నారాయణరావు"

● మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9 :





తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వనిగా కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజలందరికీ చిరస్మరణీయులని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలకు హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం ప్రతిధ్వనిగా కాళోజి నారాయణరావు తెలంగాణ ప్రజలందరికీ సుపరిచితులని అన్నారు. తెలంగాణ వైతాళికుడిగా జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని, తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా జీవించాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కాళోజీ నారాయణ రావు, జయంతి రోజున తెలంగాణ భాషా దినోత్సవంగా కాళోజి సేవలను భావితరాలకు తెలిసేలా వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజీ నారాయణ రావు, ఆకాంక్ష అని, విద్యార్థి దశలోనే నిజాం ఎదిరించి తెలంగాణలో విద్యా వ్యాప్తికి కృషి చేశారని తెలిపారు. తన రచనలతో ప్రజలను చైతన్య పరుస్తూ ఆదర్శంగా నిలిచారని అన్నారు. మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, పాల్గొన్నారు.

# విద్యార్థులకు వివిధ రకాల కళలను పరిచయం కార్యక్రమం చేస్తున్న ప్రథమ్ సంస్థ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 9



మహబూబాబాద్ పట్టణ పరిధిలో ప్రదమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పురుషోత్తమయిగూడెం పాఠశాల లో గల పిల్లలకు క్రియేటివిటీ క్లబ్ లో భాగంగా గ్రామాల్లోని పాఠశాలల ఉన్న కొందరు పిల్లలో ఉన్న సృజనాత్మకతను పెంపొందించడానికి సైన్స్ మరియు పెయింటింగ్ గురించి అవగాహన కల్పించడానికి ప్రథమ్ సంస్థ వాళ్ళు ఈ చక్కటి అవకాశాన్ని కల్పించారు.అనంతరం ప్రథమ్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ స్రవంతి నిర్వహించిన కార్యక్రమానికి స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయలు పాల్గొన్నారు. మా పిల్లలో ఉన్న కళలను మాకు చూపిస్తూ వారిలో సరికొత్త హంగులతో పిల్లలు మెరుగు పరుచుకుంటున్నారు ఇలాంటి సృజనాత్మకతను కలను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు పిల్లలకు చాలా అవసరం అని వివరించారు తదుపరి ఇలాంటి చక్కటి అవకాశం అందిస్తున్న జిల్లాలో కో ఆర్డినేటర్ స్రవంతి ని ఉపాధ్యాయలు అభినందించారు.

# తెలంగాణ సాయుధ పోరాటాన్ని మతోన్మాదులు వక్రీకరణ

● ఎంఏ ఇక్బాల్ సిపిఎం జిల్లా నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.09) జనసముద్రం న్యూస్ భువనగిరి:-



తెలంగాణ సాయుధ పోరాటంలో కుల మతాలకతీతంగా ప్రజలు నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరిస్తూ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేశారని సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎంఏ ఇక్బాల్ అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సోమవారం రోజున తెలంగాణ సాయుధ పోరాటం విజయాలు, వాస్తవాలు వక్రీకరణలు అనే అంశంపై జరుగుతున్న సదస్సుకు ఆలేరు నుండి బయలుదేరే ముందు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటాన్ని బీజేపీ,ఆర్ఎస్ఎస్ లు హిందూ,ముస్లిం పంచాయతీగా చూపెట్టి సమాజాన్ని తప్పుదోవ పట్టించే కుటిల ప్రయత్నాలను యువత,మీడియా,మేధావులు వాస్తవాల ఆధారంగా ప్రజలకు తెలుపాలన్నారు. నైజాం నవాబు సైన్యానికి ఎదురొడ్డి ఆలేరులో రైల్వే గేటు వద్ద కొలనుపాక రోడ్లో సిపిఐఎం పార్టీ కార్యాలయం ఉన్న ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన 1948 సంవత్సరంలో ప్రజా ప్రదర్శన నిజాం నిరంకుషాన్ని వ్యతిరేకిస్తూ వస్తుంటే నైజాం సైన్యం అక్కడికి చేరుకొని విచక్షణారహితంగా కాల్పులు జరిపారు.ఆ సంఘటనలో పూసలోజు వీరయ్య,రోడ్ల పుల్లయ్య,ఎలగందుల లక్ష్మీనారాయణ,బిర్రు నారాయణ,చిన్నం సాయిలు లాంటి కమ్యూనిస్టు కార్యకర్తలు కాల్పుల్లో మరణించారు.మాజీ ఎమ్మెల్యే ఏసి రెడ్డి,నరసింహారెడ్డి తొడ నుండి తూటా దూసుకెళ్లింది.నిజాలు ఇలా ఉంటే బిజెపి,ఆర్ఎస్ఎస్ తప్పుడు ప్రచారాలు చేస్తూ చరిత్ర వక్రీకరించాలని చూడడం సిగ్గుచేటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మొరిగాడి రమేష్ గనగాని మల్లేష్ వడ్డేమాన్ బాలరాజ్,కాసు నరేష్,ఘనగాని రాజు,బర్ల సిద్ధులు,వడ్డేమని విప్లవ్,కూరెళ్ళ రవి,ఎర్ర రాజు,ఎండి అమిర్,చెక్క పరశురాములు,మద్దెల నాగరాజు,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, సర్టిఫికెట్స్ అందజేత,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9:




సింగరేణి సేవా సమితి, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ద్వారా టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, కోర్సు నందు 2024-2025 సంవత్సరానికి శిక్షణ పొందిన మహిళలకు సెప్టెంబర్ 10వ తారీఖు నాడు జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్, సింగరేణి సేవ భవన్ నందు కోర్సు కు సంబంధించిన పరీక్ష నిర్వహిస్తున్నట్టు జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (డీజీఎం) పర్సనల్ డి. కిరణ్ బాబు తెలిపారు, డీజీఎం (పర్సనల్) డి. కిరణ్ బాబు మాట్లాడుతూ టైలరింగ్ ఫ్యాషన్ డిజైనింగ్ నందు శిక్షణ పొందిన వారికి ఖాదీ గ్రామోద్యోగ్, మహావిద్యాలయ సంస్థ వారు పరీక్ష నిర్వహించనున్నారని ఇట్టి అవకాశాన్ని శిక్షణ పొందిన మహిళలు సద్వినియోగం చేసుకొని తద్వారా శిక్షణ తర్ఫీదు సర్టిఫికేట్ పొంది స్వయం ఉపాధి పొందగలరని అన్నారు

# అధికారులతో పర్యటించే సమస్యలను అడిగి తెలుసుకున్న కార్పొరేటర్

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 09



మల్కాజిగిరి నియోజకవర్గం, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బి జె ఆర్ నగర్ లో మంగళవారం కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అధికారులతో కలిసి పాదయాత్ర చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ లో ఉన్న పలు ప్రధాన సమస్యలు కమిటీ హాల్ నిర్మాణము కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని , కాలనీలో పెండింగ్ ఉన్న రోడ్లను పూర్తి చేయాలని, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు కంచె ఏర్పాటు చేయాలని, డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే కార్పొరేటర్ స్పందించి అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో డిఈ లౌక్య , దివ్య జ్యోతి, జలమండలి మేనేజర్ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ రజనీకాంత్, బాబు, ఆంటోనీ, కిషోర్, కాలనీవాసులు పుట్ట శ్రీనివాస్, నర్సింగరావు, మహబూబ్, సంతోష్, కృష్ణ స్వామి, ఈశ్వర్, శివా, ఇబ్రహీం, శంకర్, మల్లేష్, షాదుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు నిందితుల రిమాండ్

జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట:సెప్టెంబర్ 9:




పట్టణంలోని సత్యసాయి నగర్ కు చెందిన ఆవునూరి అక్షయ్ కుమార్, ఆవునూరి సంజయ్ కుమార్, ఆవునూరి విజయ్ అనే ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచి రిమాండుకు తరలించినట్లు ఎస్సై గోపతి సురేష్ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం,నిందితుల్లో ఒకడైన ఆవునూరి అక్షయ్ కుమార్ అదే వాడలో ఉండే ఒక అమ్మాయిని ప్రేమ పేరుతో వేధిస్తూ వెంబడించేవాడన్నారు. బాధితురాలు గత ఏడాది నిందితుడు అక్షయ్ కుమార్ పై ఫిర్యాదు చేయగా కేసు నమోదు అయిందన్నారు. కొద్ది రోజుల తర్వాత కేసు రాజీ పడాలని బెదిరించగా మళ్ళీ పోలీసు స్టేషన్లో ఆమె కేసు పెట్టింది.అతనిపై మళ్ళీ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. బాధితురాలు పెట్టిన రెండు కేసులు రాజీ కావాలని చెప్పిన కూడా రాజీ కావడం లేదని తండ్రి కూతురును చంపితే కేసు ఉండదు అని భావించిన నిందితుడు నిన్న రాత్రి తన ఇద్దరు సోదరులతో కలిసి బైక్ పై బాధితురాలి ఇంటికి వెళ్లి నిందితులు వెంట తెచ్చుకున్న కర్రలతో బాధితురాలిని, అదేవిధంగా వాళ్ళ తండ్రి లకావత్ రవీందర్ ను కర్రలతో కొట్టి చంపే ప్రయత్నం చేయగా ఇంట్లో ఉన్న బాధితురాలి తల్లి కేకలు వేయడంతో నిందితులు అక్కడి నుండి పరార్ అయ్యారన్నారు. ఈ గొడవ విషయమై బాధితురాలు పిర్యాదు చేయగా ఎస్సై సురేష్ ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి నిందితులను పట్టుకొని కోర్టులో హాజరు పరచి రిమాండుకు తరలించడం జరిగిందన్నారు. యువకులు మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం

● ముఖ్యఅతిథిగా సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.09) జనసముద్రం న్యూస్





పోచారం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీచర్లకు టీచర్ డే సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు టీం రేవంత్ అన్న సభ్యులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ,కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తల్లి తండ్రి గురువు గురువు లేని విద్య గుడ్డిది ఈనాడు డాక్టర్లు లాయర్లు ఇంజనీర్లు కావడానికి ముఖ్యము గురువు గురువును పూజించాలి.గురువుల పట్ల వినయ విధేయతలు కలిగి ఉండాలని,విద్యార్థులకు తెలిపారు.అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి,నాయకులు నరసింహారెడ్డి,కేఎం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితులకు కొండంత అండగా నిలిచిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

● అప్పసముద్రం ప్రమాద ఘటన క్షతగాత్రులను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే...

● చిన్నారుల ప్రమాద విషయం తెలుసుకుని చలించిపోయిన ముఖ్యమంత్రి చంద్రబాబు...

● ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల వంతున ఆర్థిక సహాయం ప్రకటన...

● ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలు.....

ఉదయగిరి నియోజకవర్గ ప్రజల పట్ల ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆపద్బాంధవునిగా నిలుస్తూ అభయహస్తం అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో అనేక సందర్భాలలో వివిధ రూపాలలో జరిగిన ప్రమాదాలను స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్వయంగా తెలుసుకుని నేరుగా బాధితులను కలుసుకొని శ్రీ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించడమే కాక మెరుగైన వైద్య సేవలను అందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు.ఈ క్రమంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయగిరి మండలం అప్పసముద్రం గ్రామంలో నిమజ్జనం కార్యక్రమంలో బాణాసంచాలు పేలి 9 మంది చిన్నారులు గాయాలు పాలైన విషయం అందరికీ తెలిసిందే.కాగా ప్రమాద ఘటనను తెలుసుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తక్షణం స్పందిస్తూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించడంతో పాటు ఆర్థిక సహాయం కూడా అందించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచనలు చేశారు.ఈ విషయమై మంగళవారం నాడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి అప్పసముద్రం బాణాసంచా ప్రమాద ఘటన తీరును వివరించారు.వెంటనే చలించి పోయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కొక్క చిన్నారికి రెండు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ప్రమాదం ఎలా జరిగింది అనే దాని కంటే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. అదే విధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా ప్రజా శ్రేయస్సు కోరుకుంటుందని స్పష్టం చేశారు. అప్పసముద్రం సంఘటన విషయం తెలిపిన వెంటనే 9 మంది చిన్నారులకు 18 లక్షలు సీఎం సహాయ నిధి నుండి మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉదయగిరి నియోజకవర్గం ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే చిన్నారుల కుటుంబాల నివాసాలకు వెళ్లి చిన్నారులను కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకొని ప్రభుత్వం ద్వారా వచ్చిన సహాయాన్ని త్వరలోనే అందజేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు.నెల్లూరులో తనకు పరిచయం ఉన్న చిన్నపిల్లల ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ రవి అవసరమైన చిన్నారులకు ప్లాస్టిక్ సర్జరీ చేసేందుకు కూడా ముందుకు వచ్చారని, అవసరమైన వారికి సర్జరీ చేయించేందుకు కూడా కృషి చేస్తానని తెలిపారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం

● ముఖ్యఅతిథిగా సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.09) జనసముద్రం న్యూస్



పోచారం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీచర్లకు టీచర్ డే సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు టీం రేవంత్ అన్న సభ్యులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ,కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తల్లి తండ్రి గురువు గురువు లేని విద్య గుడ్డిది ఈనాడు డాక్టర్లు లాయర్లు ఇంజనీర్లు కావడానికి ముఖ్యము గురువు గురువును పూజించాలి.గురువుల పట్ల వినయ విధేయతలు కలిగి ఉండాలని,విద్యార్థులకు తెలిపారు.అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి,నాయకులు నరసింహారెడ్డి,కేఎం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకవి కాళోజీ సేవలు చిరస్మరణీయం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్:09**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా కవి కాళోజి సేవలు చిరస్మరణీయం అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్విద్యాచందనఅన్నారు ప్రజాకవి పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ తో కలసి కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ సాహిత్యం సంస్కృతి భాషలకు చిరస్థాయి గుర్తింపును తెచ్చిపెట్టారని తెలిపారు ఆయన కేవలం కవి మాత్రమే కాకుండా సామాజిక ఉద్యమకారుడు ప్రజా చైతన్యవేత్తగా తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానంసంపాదించుకున్నారని వివరించారు



తెలంగాణ మాండలిక భాషలో సామాజిక సమస్యలను ప్రతిబింబిస్తూ సాధారణ ప్రజల హృదయాలను తాకిన రచనలు ఆయనవి కావడంతోనేప్రజాకవిఅనే బిరుదును అందుకున్నారని చెప్పారు కాళోజీ రచనలు ప్రజలకు ధైర్యాన్ని సామాజిక అవగాహనను కలిగించాయని ఆయన చూపినమార్గం భావితరాలకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు ప్రజలతో మమేకమై వారి కష్టాలు సమస్యలను తన కవిత్వంలో ప్రతిబింబించడం ద్వారా సమాజంలో మార్పు తీసుకొచ్చే కృషి చేశారని గుర్తు చేశారు ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్బిరుదుతోసత్కరించడంగర్వకారణమని తెలిపారు కాళోజీ జయంతి ని తెలంగాణ భాషా దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం ఆయనకు ఇవ్వబడిన అత్యున్నత గౌరవమని పేర్కొన్నారు ప్రతి సంవత్సరం నిర్వహించే ఈజయంతివేడుకలుతెలంగాణ భాష సాంప్రదాయం సంస్కృతిని కాపాడుకునే దిశగా సమాజానికి స్ఫూర్తి కలిగిస్తాయని వివరించారు భాషా వారసత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి కాళోజీ చూపిన దారిలో నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు ఓ ఎస్ డి వెంకటరమణ ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్ బీసీ సంక్షేమఅధికారి విజయలక్ష్మిజిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్:09**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం లచ్చ గూడెం గ్రామంలో నిర్వహించిన గ్రామ పంచాయతీ స్థాయి సెట్యురేషన్ క్యాంప్ లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ ఘనశ్యాం సోలంకి పాల్గొన్నారు ఆర్థిక మంత్రిత్వ శాఖ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల ప్రకారం అన్ని గ్రామ పంచాయతీలలో ఈ క్యాంపులు నిర్వహిస్తున్నామని ప్రధాన మంత్రి జన్ ధన్ ఖాతాలు తెరవడం జీవనజ్యోతి భీమా యోజన సురక్ష భీమా యోజన అటల్ పెన్షన్ యోజన పథకాల గురించి అవగాహన కల్పించి నమోదు చేయడం కె వై సి నమోదు నామినేషన్ సౌకర్యం క్లెయిమ్ చేయని డిపాజిట్లపై అవగాహన కల్పించడం వివిధ బ్యాంక్ పథకాల గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలియచేశారు ఖాతా దారులకు మెరుగయిన సేవలు అందించే విషయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందంజలో ఉందని తెలియచేశారు
సత్యనారాయణ రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వివిధ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నదన్నారు మన జిల్లా కలెక్టర్ జిల్లాలోని వివిధ వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా మునుపెన్నడూ లేనివిధంగా మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని మునగ కొరమీను పెంపకం మేకల పెంపకం కౌజుపిట్టల పెంపకం పుట్టగొడుగుల పెంపకం ఇలా ప్రజల ఆదాయాన్ని పెంచే విధంగా కృషిచేస్తున్నారని గ్రామీణ యువత కు ఉపాధి అవకాశాలు పెరిగే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని ఈ ప్రయత్నాలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్తి మద్దతుగా నిలుస్తుందని తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సబ్సిడీ పథకాలు కూడా అందుబాటులో ఉన్నాయని వాటిని సక్రమంగా ఉపయోగించి ప్రజలు తమ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు పంట రుణాలు తీసుకున్న రైతులు ప్రతి సంవత్సరం రెన్యువల్ చేయించుకోవాలని తద్వారా తక్కువ వడ్డీ ప్రయోజనం పొందవచ్చని తెలిపారు. తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించి రుణ చరిత్ర సరిగా ఉంచుకోవడం ద్వారా బ్యాంకుల నుండి మరిన్ని సౌకర్యాలు పొందే అవకాశం ఉంటుందన్నారు రైతులకు స్వయం సహాయక సంఘాల సభ్యులకు తమ బ్యాంక్ విరివిరిగా రుణాలు ఇస్తున్నట్లు వివరించారు PMJJBY అలాగే PMSBY పథకాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అద్భుతమైన పథకాలనీ కేవలం సంవత్సరానికి 436 రూపాయిలతో రెండు లక్షల రూపాయిల జీవిత బీమా మరియు 20 రూపాయిలతో రెండు లక్షల రూపాయిల ప్రమాద భీమా పొందవచ్చని తెలిపారు అన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలలో ఈ పథకం పొందవచ్చని తెలిపారు ప్రతి వ్యక్తి బ్యాంక్ లావాదేవీలపై అవగాహన పెంచుకుని ఆర్థికంగా దృఢంగా సురక్షితంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత దేశంలోని అన్ని ప్రాంతాల్లో తమ శాఖల ద్వారా ప్రతి భారతీయుడికి బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధసంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందంజలో ఉందని తెలియచేశారు జిల్లాలోని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే విధంగా తమ శాఖలు మరియు వినియోగదారుల సేవా కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల ప్రకారం ఖాతాదారులు తమ అన్ని శాఖలు మరియు వినియోగదారుల సేవా కేంద్రాల ద్వారా సులభంగా కె వై సి వివరాలు నవీకరించుకోవచ్చని ఆయన తెలిపారు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లాలోని 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయసు గల ప్రతి వ్యక్తికి ఇన్సూరెన్స్ చేయించాలన్న లక్ష్యంతో తమ అన్ని శాఖలు పనిచేస్తున్నట్లుగా తెలిపారు
ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ శ్రీకాంత్ లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డిమేనేజర్ఎఫ్.ఐ భానుపద్మ శ్రీ టేకులపల్లి శాఖ మేనేజర్ ముఖేష్ పంచాయతీ సెక్రటరీ కవిత సి యస్ పి. జిల్లా కోఆర్డినేటర్ కిషోర్ సి యస్ పి లు ఫ్ ఓ ఎస్ కృష్ణ సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్లు నాగేశ్వరరావు జగ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఈ వీ ఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్:09**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

మంగళవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా మంగళవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం వీవీ ప్యాట్లు ఉన్న గదిని సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపరిడెంట్ రంగ ప్రసాద్ పొలిటికల్ పార్టీ నోముల రమేష్ బిజెపి లక్ష్మణ అగర్వాల్ కాంగ్రెస్ పార్టీ హమ్ ఆప్ ది పార్టీ రాంబాబు సిపిఐ పార్టీ ఎస్ శ్రీనివాస్ సిపిఐఎం ఎస్కే సలీం ఎన్నికల సిబ్బంది నవీన్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

# రోళ్ళపాడు ప్రాథమిక పాఠశాలపై ఆకస్మిక తనిఖీ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్:09**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

టేకులపల్లి మండలం రోళ్ళపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు
ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల భవనం,ఆవరణ తరగతి గదులు పరిశుభ్రతా స్థితిని పరిశీలించారు. విద్యార్థులతో సూటిగా మాట్లాడి వారికి అందుతున్న విద్యా సౌకర్యాలు పాఠశాలలో అందిస్తున్న మిడ్ డే మీల్ నాణ్యత వసతుల గురించి తెలుసుకున్నారు విద్యార్థుల పఠన రచన నైపుణ్యాలను అంచనా వేసే క్రమంలో ఒకటవ తరగతి రెండవ తరగతి విద్యార్థులను బోర్డుపై వారి పేర్లు రాయమని సూచించి పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి ఆరోగ్యం చదువు అభివృద్ధి అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశాలని పేర్కొన్నారు విద్యార్థులకు తగిన వసతులు పరిశుభ్రమైన వాతావరణం నాణ్యమైన ఆహారం అందించడంలోఎలాంటి లోపం చోటు చేసుకోరాదని స్పష్టంచేశారు ప్రతిరోజూ నిర్ణీత మెనూ అమలు అవుతున్నదో లేదో తెలుసుకున్నారు
ఉపాధ్యాయుల హాజరు బోధనా విధానాలను పరిశీలించిన కలెక్టర్ అధికారులు తరచుగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని నిర్లక్ష్యం లేదా లోపం తలెత్తితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు పాఠశాల



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా ఉపాధ్యాయులుప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఉపాధ్యాయులు చిట్టిబాబు పంచాయతీ సెక్రటరీ రాజు గ్రామస్తులు సంబంధితశాఖలఅధికారులుతదితరులు పాల్గొన్నారు





# 5వ వార్డు లోని సైడుకాలువలో మున్సిపల్ సిబ్బంది తో పూడిక తీయించిన ఆలేటి వాసు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 09**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని చెన్నకేశవ కాలనీ లోని ఐదోవార్డు నందు మున్సిపాలిటీ సిబ్బందితో టీడిపి నాయకులు ఆలేటి వాసు దగ్గరుండి సైడ్ కాలువల్లో పేరుకుపోయిన పూడికను తీయించటం జరిగింది. దీంతో ఆ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన చమర్తి

**రాజంపేట నియోజకవర్గం**
**సెప్టెంబర్ 09 జన సముద్రం న్యూస్.**

వీరబల్లిబీ మంగళవారం వీరబల్లి మండలంలో రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి హోదాలో మొదటిసారిగా విచ్చేస్తున్న సందర్భంగా అబ్బవరం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు ఘన నివాళు లు అర్పించారు.
ఈ సందర్భంగా భారీగా హాజరైన తెదేపా శ్రేణులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు నోటి నుండి అన్నా అనే పదం ఒక్క ఎన్టీఆర్ సొంతమని, అటువంటి గొప్ప నాయకుడు స్థాపించిన పార్టీలో కొనసాగుతూ రాజంపేట ఇన్చార్జ్ హోదాలో పెరవల్లి మండలానికి రావడం ఎంతో ఆనందంగా ఉందని,



ఎన్టీఆర్ గారి స్ఫూర్తితో, చంద్రబాబు నాయుడు గారు, లోకేష్ గారి అండదండలతో రాజంపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడపడంతో పాటు ప్రతి నాయకుని కార్యకర్తకు అండగా ఉంటానని ఆయన తెలియజేశారు

# జగన్ రాజు కోసం జన సందోహం,,,





-మట్లి, వడ్డీపల్లి ఎల్లంపల్లి లో జనసంద్రం,,,
- భారీ క్రేన్ తో గజమాల స్వాగతం,,,
- పసుపుమయం అయిన వీరబల్లి మండలం,,
- రాజంపేట టిడిపి ఇంచార్జి శ్రీ జగన్ మోహన్ రాజు గారికి అపూర్వ స్వాగతం,,

**రాజంపేట నియోజకవర్గం సెప్టెంబర్ 09 జనసముద్రం న్యూస్.**

వీరబల్లి: రాజంపేట టిడిపి ఇన్చార్జి హోదాలో మొట్టమొదటిసారిగా వీరబల్లి మండల పర్యటనకు విచ్చేసిన శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారికి తెలుగు తమ్ముళ్లు బ్రహ్మరథం పట్టారు. జగన్ రాజు కోసం జన సందోహం అపూర్వ స్వాగతం పలకడంతో గ్రామాలు పసుపు పసుపుమయం అయ్యాయి. వీరబల్లి మండలం మట్లి వడ్డేపల్లి,ఎల్లంపల్లి లో రాజు గారికి పసుపు సైన్యం కనివిని ఎరుగని రీతిలో స్వాగతం పలికారు.
భారీ గజమాలతో స్వాగతం పలికి జగన్ రాజు నాయకత్వానికి జేజేలు పలికారు.

# జగన్ రాజు వాడ వాడలా ఘన స్వాగతం

## పెదవీడు,మంగళపల్లి,నీలవాండ్ల పల్లి లో మంగళ హారతులతో స్వాగతం,,





**రాజంపేట నియోజకవర్గం**
**సెప్టెంబర్ 09 జన సముద్రం న్యూస్.**

వీరబల్లిబీ రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారి వీరబల్లి పర్యటన భారీ జన సందోహంతో కొనసాగుతుంది. వీరబల్లి మండలం పెదవీడు, మంగళపల్లె, నీలవాండ్ల పల్లిలో మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో స్వాగతం పలికి మా రాజు కు మా ఆత్మీయ స్వాగతం అంటూ తమ అభిమానాన్ని చాటి చెప్పారు.

# ఎమ్మెల్యే ఆదేశాల మేరకు 31వ వార్డులో కాలువల్లో పూడికతీత పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు

**జనసముద్రం న్యూస్. సెప్టెంబర్ 09**

మాచర్ల పట్టణంలోని 31వ వార్డులో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు, మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్ చొరవతో, మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు ఆధ్వర్యంలో టౌన్ మొత్తం జల్లెడ పట్టి గ్యాంగ్ వర్క్ కాలువల్లో పేరుకుపోయిన పూడికను తీయటం జరిగిందని మాజీ మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు తెలిపారు.
ఆయన దగ్గరుండి పరశీలించారు. అదేవిధంగా నరసింహారావు వార్డులైన 16, 17వ వార్డుల్లో గ్యాంగ్ వర్క్ జరుగుతుంది.





# ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ను కలిసిన బోయిన శ్రీనివాసరావు



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 09:**

నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) లావు శ్రీకృష్ణదేవరాయలు ను పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం లోని పట్లవీడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు బోయిన శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది.

# విలేకర్ దండ భాస్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన నల్లమోతు సిద్ధార్థ..

**మిర్యాలగూడ పట్టణం.సెప్టెంబర్ 09.(జనసముద్రం న్యూస్):**



విలేకర్ గా దండ భాస్కర్ అందించిన సేవలు వర్ణనాతీతమని వారి మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ అన్నారు,పట్టణ పరిధిలోని ఈదులగూడెంకు చెందిన ప్రముఖ టీవీ పై విలేకర్ మరియు సిటీ కేబుల్ విలేకర్ దండ భాస్కర్ ఇటీవల గుండెపోటుతో మరణించగా చిన్న కర్మ కార్యక్రమం వారి స్వగృహంలో నిర్వహించారు,అట్టి కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించి మాట్లాడుతూ దండ భాస్కర్ వారి ఇద్దరి కూతుళ్లకు భవిష్యత్తులో పై చదువుల విషయంలో కానీ ఉపాధి విషయంలో కానీ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు మేమంతా శాయసక్తుల అండగా ఉండి అన్ని రకాలుగా ఆదుకుంటామని తక్షణ ఆర్థిక సహాయంగా దండ భాస్కర్ వారి సతీమణికి 50వేల రూపాయలు అందించారు.వారి వెంట పల్నాటి జానకి రెడ్డి,ప్రశ్యా శ్రీనివాసరెడ్డి,మన్నెం శ్రీనివాసరెడ్డి,రెడబోతు సంతోష్ రెడ్డి,ఎండి షోయబ్,పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్,ప్రముఖ ఎలక్ట్రానిక్ మరియు మీడియా మిత్రులు ఉన్నారు.

## కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకోవడమే సర్కార్ లక్ష్యం

### 62 మందికి రూ.19.97 లక్షల విలువ చేసే చెక్కులు పంచిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్ 9 :

ప్రభుత్వవైద్యపరమైన ఇబ్బందుల్లో ఉన్న పేదలకు చేదోడు వాదోడుగా ఉండాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి ఆర్థిక సహాయం అందజేస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 62 మందికి 19.97 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులతోపాటు మరో 17 మందికి కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయడం, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే సీఎంఆర్ఎఫ్ నుంచి సహాయాలు అందజేస్తున్నదని వివరించారు. వైద్యం కోసం ఖర్చు పెట్టిన మొత్తాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఇవ్వలేకున్నా కొంత మేరకు ఆర్థికంగా వెసులుబాటు కల్పిస్తున్నదని ఆయన వివరించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని గుర్తు చేశారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడకం దారులకు ఉచిత విద్యుత్తు, చౌకధరల దుకాణాల ద్వారా దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యం పంపిణీ అందజేస్తూ పేదల కడుపులు నింపుతున్నామన్నారు. ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఆదరణ చూపించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.

## తలార్లపల్లి లో(100) లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం ఎక్సైంజ్ వారు



జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 9

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ,ఏలూరు శ్రీమతి. బి.శ్రీలత , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు కె.వి.ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ &ఎక్సైజ్ఆఫీసర్,ఏలూరుజిల్లా , ఏలూరు . ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఎక్సైజ్ అధికారులు మరియు సిబ్బంది కలిసి చింతలపూడి మండలం తలార్లపల్లి గ్రామము లో ఎక్సైజ్ నేరములు కొరకు జాయింట్ రైడ్స్ దాడులు నిర్వహించగా , తలార్లపల్లి గ్రామము నకు చెందిన ఇస్లావతు బాలాజీ మరియు దేశావతు శ్రావణి ఏ సౌందర్య కు సంబంధించిన (100) లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి , (5) లీటర్ల నాటు సారాయి ను స్వాధీన పరచుకొని ఆ ఇరువురు పై పరారీ కేసు నమోదు చేయడమైనది!

అలాగే ఈ రోజు కామవరపుకోట మండలం తాడిచెర్ల గ్రామము లో పాత నాటు సారాయి కేసులో A2 నేరస్తుడుగా పరారీ లో ఉన్న వాక దేవాంజనేయులు ను అదుపులో తీసుకొని చింతలపూడి కోర్ట్ మేజిస్ట్రేట్ వారి ఎదుట డిమాండ్ కొరకు హాజరు పరచడమైనది!

ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు సి.ఐ. భోగేశ్వర రావు, ఏలూరు స్టేషన్ ఎస్.ఐ గౌరీ శంకర్ , ఇస్టఫ్ ఏలూరు ఎస్.ఐ ఎండీ. ఆరిఫ్ , వారి సిబ్బంది మరియు స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ.లు అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి.ఐ.పి.అశోక్ తెలిపినారు!

## ప్రతినెల తొమ్మిదో తేదీన గర్భిణీ స్త్రీలకు అన్నప్రసాద భోజనాల అందించిన శాశ్వతదాత సముద్రాల ప్రకాష్ (USA) ధర్మపత్ని రేణుక





జనసముద్రంన్యూస్, కారంపూడి, సెప్టెంబర్ 09:

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నందు ప్రతినెలా 9వ తారీకు గర్భిణీ స్త్రీల కొరకు పి.ఎం.ఎస్.ఎం.ఏ కార్యక్రమానికి వచ్చే గర్భిణీ స్త్రీలు, ఆశా వర్కర్లు, పేషెంట్లు, ఏ ఎన్ ఎం ఎస్ లు, ఎం ఎల్ హెచ్ పి ఎస్ లు, స్టాఫ్ కు 200 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీకి సహకరించిన దాతలు సముద్రాల పుల్లారావు ధర్మపత్ని తులశమ్మ కుమారుడు ప్రకాష్(usa) ధర్మపత్ని రేణుక కూతురు శృతి, కుమారుడు శ్రీకర్, సహకారంతో అన్న ప్రసాద భోజనాలు అందించడం జరిగినది. వెలుగురు శేషారావు ధర్మపత్ని భారతి పర్యవేక్షణలో ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, పల్లా పద్మ, చిన్ని అనంతలక్ష్మి, ఆతుకూరి అంజని, కజ్జం రామలక్ష్మి, చింతల శారద, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి ఊటుకూరు వాణి, సముద్రాల పద్మ ,ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ ఎం రమ్య, డాక్టర్ కే లక్ష్మి మౌనిక, సి హెచ్ ఓ కే. మల్లయ్య, సూపర్వైజర్ మస్తాన్ వలి , హెల్త్ అసిస్టెంట్ ఎం లాలు నాయక్ తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిక్కవోలు, కొంకుదురు పి హెచ్ సి హాస్పిటల్స్ వైద్య సిబ్బందితో వివిధ అంశాములపై సమీక్ష నిర్వహించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి



జనసముద్రంన్యూస్ బిక్కవోలు, సెప్టెంబర్:09

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు ఎంపీపీ కార్యాలయంలో బిక్కవోలు,కొంకుదురు పీహెచ్సిల వైద్యులు,సిబ్బంది, ఎంపీపీ,ఎంపీటీసీలతో హాస్పిటల్స్ లో నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు,పీహెచ్సిల నిర్వహణ,తీర్మానాలు వివిధ అంశాలపైఅనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డిసమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు నల్లమిల్లి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు వైద్య సదుపాయాలు కల్పించడం కోసం అనేకపథకాలనుప్రవేశపెట్టడం జరిగిందని,అందులో భాగంగానే ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని,వాటి ద్వారా ప్రజలకు వైద్య సేవలు చేరే విధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలని కోరడం జరిగింది.

ఈసమావేశంలోఏఎంసిచైర్మన్,పీహెచ్సిలవైద్యులు,సిబ్బంది,ఎంపీపీ, ఎంపీటీసీలు,బిక్కవోలు,కొంకుదురు గ్రామాల ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

## ఏఐ మొబైల్ షాప్ ను సందర్శించిన మంత్రి మండిపల్లి కుమారుడు నిచ్చల్ నాగిరెడ్డి.



రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 9

మంగళవారం ఉదయం రాయచోటి టనా వద్ద ఉండే ఏఐ మొబైల్స్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు నిచ్చల్ నాగిరెడ్డి షాపు యజమానులు షేక్ సుహేల్ అహ్మద్ పిలుపుమేరకు సందర్శించారు... షాపు వద్దకు విచ్చేసిన నిశ్చల్ నాగిరెడ్డికి షాపు యజమానులు శాలువా గజమాలతో సత్కరించారు అనంతరం ఆయన వారితో మాట్లాడుతూ రాబోయే కాలంలో నాణ్యమైన మొబైల్ ను కస్టమర్లకు అందించి కస్టమర్ల మన్నలు పొంది మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు సల్లు భాయ్,అబ్రార్,సుహేల్ పజిల్,ఫిరోజ్,షాహుల్,తబ్రేస్ మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బీసీ నాయకుడిని లక్ష్యంగా చేసిందా అధిష్టానం? కాంగ్రెస్‌లో వివక్షపై ఉత్కంఠ

జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్ 9

కరీంనగర్‌జిల్లాలోకాంగ్రెస్‌పార్టీలోచోటుచేసుకుంటున్న పరిణామాలు, పార్టీ అంతర్గతంగా అసంతృప్తిని రేకెత్తిస్తున్నాయి. బీసీ వర్గానికి చెందిన నాయకుడు, కరీంనగర్ ఇన్చార్జ్‌గా ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థి పురుమళ్ళ శ్రీనివాస్ వ్యక్తం చేసిన ఆవేదనను పార్టీ తగినట్లుగా చూడకుండా, కేవలం ఆయన బీసీ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సస్పెండ్ చేయడం వివాదాస్పదంగా మారింది.

**సస్పెండ్ చర్యకు వ్యతిరేకంగా బీసీ వర్గంలో ఆగ్రహం**

పురుమళ్ళ శ్రీనివాస్ ఒక సాధారణ రైతు కుటుంబం నుండి ఎదిగిన నాయకుడు. వార్డు మెంబర్‌గా తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించి, ఉపసర్పంచ్, సర్పంచ్‌గా మూడు సార్లు పనిచేసి, జడ్పిటిసిగా సేవలందించారు. ప్రజల మద్దతుతో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆయనపై చేపట్టిన క్రమశిక్షణ చర్యలు, బీసీ వర్గానికి తీవ్ర నిరాశను కలిగిస్తున్నాయి.

ఆయన వ్యక్తం చేసిన సమస్యలు – గ్రామ స్థాయిలో పనిచేసిన నాయకుడిగా బీసీ వర్గానికి ఎదురవుతున్న అసమానతలను, రాజకీయంగా వెనుకబాటుతనాన్ని, పార్టీ అంతర్గతంగా ఉన్న విభేదాలను వెలుగులోకి తేవడమే తప్ప, పార్టీలో శాంతిని భంగం చేయాలనే ఉద్దేశం లేదని ఆయన అనుచరులు చెబుతున్నారు.

ఇతర నాయకులపై చర్యలేమీ?

అయితే, మరోవైపు వెలిచాల రాజేంద్ర రావు వంటి అగ్రకులానికి చెందిన నాయకుడు, జిల్లా అధ్యక్షుడు కవంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర నాయకుడు బొమ్మ మహేష్ ఫోటోలతో ఎటువంటి ప్రోటోకాల్ పాటించకుండా, కరీంనగర్ వ్యాప్తంగా అనేక బ్యానర్లు ఏర్పాటు చేసినా, పార్టీ నుంచి ఎటువంటి శిక్షాత్మక చర్యలు తీసుకోలేదు.

ఇలాంటి వైఖరిపై పార్టీ అంతర్గతంగా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవైపు బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇస్తూనే, మరోవైపు అగ్రకుల నాయకులకు ప్రత్యేకంగా మద్దతు ఇచ్చి, బీసీ నాయకత్వాన్ని ఉపేక్షించడం రాజకీయంగా సరైనదేనా అనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది.

**అధిష్టానం స్పందించకపోవడంపై సందేహాలు**

సస్పెండ్ చేసిన నాటి నుంచి ఇప్పటివరకు నాలుగు నెలలు గడిచినా, అధిష్టానం ఈ విషయంపై చొరవ చూపకపోవడం పార్టీపై అనుమానాలు పెంచుతోంది. ఈ విషయం పార్టీ నాయకత్వానికి చేరిందా? లేక మధ్యలో ఉన్న నాయకుల ప్రభావంతో ఇదే పరిస్థితి కొనసాగుతోందా? అనే ప్రశ్నలు అడిగే వారున్నారు. పార్టీని ప్రజలకు దగ్గర చేయాల్సిన సమయంలో, ప్రజల మద్దతుతో ఎదిగిన నాయకుడిని అసంతృప్తికి గురిచేయడం ద్వారా పార్టీకి దీర్ఘకాలిక నష్టం కలిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



**సామాజిక సమతుల్యతపై ప్రభావం**

ఈ సంఘటనను కేవలం వ్యక్తిగత వివాదంగా కాకుండా, సామాజిక సమతుల్యతకు సంబంధించిన సంకేతంగా కూడా చూడవచ్చు. బీసీ వర్గానికి చెందిన నాయకులను ఎదగనివ్వకుండా అడ్డుకునే ప్రయత్నంగా, ఇది వ్యతిరేకంగా వ్యాపిస్తే, పార్టీ ప్రతిష్టకు భంగం కలిగే అవకాశం ఉంది. ప్రజల మధ్య అసంతృప్తిని పెంచే అవకాశం ఉన్నందున, సమగ్రంగా విచారణ జరిపి, సరైన చర్యలు తీసుకోవాలని కరీంనగర్ యూత్ కాంగ్రెస్ డిమాండ్ చేస్తుంది.

## కామ్రేడ్ మావో స్ఫూర్తితో ఉద్యమిదాం సిపిఐ ఎంఎన్ న్యూ డెమోక్రసీ పిలుపు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 9

మహబూబాబాద్ జిల్లా ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు చైనా విప్లవోద్యమ నాయకుడు కామ్రేడ్ మావో 49 వర్ధంతిని సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో స్థానిక మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ హలవత్ లింగన్న అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్ లు మాట్లాడుతూ కామ్రేడ్ మావో చైనాలో విప్లవాన్ని విజయవంతం చేయడానికి రష్యా తరహా విప్లవాన్ని ఎంచుకున్న ఆ తర్వాత ఆ దేశ నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా అధ్యయనం చేసి ముందుకు సాగాడు అన్నారు.

గ్రామాలను విముక్తి చేసుకుంటూ చివరికి పట్టణాలను విముక్తి చేశాడని నూతన ప్రజాస్వామిక విప్లవ సిద్ధాంతంతో దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పందా ద్వారా 1949లో విప్లవాన్ని విజయవంతం చేసిన త్యాగధనుడు అన్నారు. విప్లవం విజయవంతం కోసం అనేక రచనలు చేసి కార్యకర్తలను కార్యోన్ముఖులుగా తయారు చేశాడు అన్నారు. విప్లవంవిజయవంతమైన తర్వాత సాంస్కృతికోద్యమం నడిపించిన విప్లవోద్యమ నాయకుడు అన్నారు. మార్క్సిజం లెనినిజం మావో ఆలోచన విధానం వెలుగులోవిప్లవాన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు. కామ్రేడ్ మావో అమరుడై నలభై తొమ్మిది సంవత్సరాలు అవుతున్న తన సాయుధ పోరాట పందా విప్లవోద్యమ చరిత్ర ఎప్పుడు సజీవంగానే ఉంటాయన్నారు. ఆ వెలుగులో మరిన్ని ఉద్యమాలు నిర్మించి విప్లవాన్ని విజయవంతం చేయాలనివారు పిలుపునిచ్చారు లిఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సామ పాపయ్య ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ పర్వత కోటేష్ పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు గుజ్జు కృష్ణవేణి వివిధ ప్రజా సంఘాల నాయకులు తెల బోయిన కృష్ణ కుక్కమూడి యాకయ్య సురేష్ లింగయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గౌట్ ఆయుర్వేద చికిత్స డాక్టర్ ఆర్ శ్రీనివాస్



(జన సముద్రం)( రాజుపాలెం)

గౌట్ అనేది జాయింట్లనుదెబ్బతీసే ఒక రకం ఆర్థరైటిస్ – ముఖ్యంగా కాలు పెద్దవేలికి దగ్గరగా మొదలయ్యేలా ఉంటుంది.

ఇది శరీరంలో యూరిక్ యాసిడ్ (uric acid) అధికంగా పేరుకోవడం వల్ల కలిగే సమస్య.

గౌట్ లక్షణాలు

1. తీవ్రమైన నొప్పి:
ముఖ్యంగా పెద్దవేలు జాయింట్ వద్ద
చిప్పల జాయింట్లు, మోకాళ్లు, మణికట్టు వంటి ఇతర జాయింట్లలోనూ నొప్పి రావచ్చు
2. ఉబ్బిన, ఎర్రగా మారిన జాయింట్లు.
3. తాకినా నొప్పిగా ఉండడం
4. తీవ్ర ఉష్ణతతో ఉండడం
5. జ్వరంలా అనిపించడం
6. పగలుకాల్ల నొప్పి ఎక్కువగా ఉండటం – ఎక్కువగా రాత్రిళ్ళు మొదలవుతుంది.

ఆయుర్వేద వైద్యము ప్రకారం చికిత్స:

గౌట్‌ను “వాత రక్తం” లేదా “వాత రక్త వికారం” అని పిలుస్తారు. ఇది వాత దోషం మరియు రక్త దోషం పెరిగినపుడు కలిగే వికారం

ఫార్మసీలో దొరికే ఆయుర్వేద మందులు:

1. కైసోరా గుగ్గులు – వాతం తగ్గించి రక్తాన్ని శుద్ధి చేస్తుంది
2. పునర్నవాది గుగ్గులు యూరిక్ యాసిడ్‌ను తగ్గిస్తుంది
3. గుడుచి టాబ్లెట్ లేదా గుడికి సత్రం – శరీరానికి ఇమ్యూనిటీ ఇస్తుంది
4. త్రిఫల ట్యాబ్లెట్ లేదా త్రిఫల చూర్ణం జీర్ణక్రియను మెరుగుపరచి టాక్సిన్లను బయటకి పంపుతుంది
5. చంద్ర ప్రభావతి – మూత్రనాళ సమస్యలకు
6. దశమూలారెస్ట – శరీరంలోని వాతం తగ్గించడానికి
7. గోక్షుర టాబ్లెట్ పౌడర్ – మూత్ర విసర్జన మెరుగుపరచి యూరిక్ యాసిడ్ తగ్గించడంలో ఉపయోగపడుతుంది.

గృహవైద్య చికిత్సలు :

1. వెల్లుల్లి (Garlic):
రోజుకి 2–3 వెల్లుల్లి రెబ్బలు మింగడం వాతం తగ్గించడంలో సహాయపడుతుంది.
2. అల్లం టీ (Ginger Tea):
అలాంటి జలుబు, వాతం లక్షణాలను తగ్గించడానికి రోజుకి ఒక్కసారి తీసుకోవచ్చు
? చిన్న అల్లం ముక్కను ఉడకబెట్టి తేనెతో తీసుకోవాలి.
3. అరటికాయ పచ్చడి / కూరలు:
వాతం తగ్గించే ఆహారాల్లో అరటికాయ ఒకటి
4. పొదిన పానీయం
ఇవి వాతం మరియు జీర్ణ సమస్యల్ని తగ్గిస్తాయి
? 1 tsp జీలకర్ర ం 1 tsp ధనియాలు + ½ tsp అజ్వాయిన్ ను 2 గ్లాసుల నీటిలో 10 నిమిషాలు ఉడకబెట్టి తాగాలి (రోజుకి 1–2 సార్లు).
5. పెరుగు మరియు మజ్జిగ:
శరీరాన్ని శీతలీకరించడానికి మజ్జిగ చాలా ఉపయోగకరమైనది.

**6. కరివేపాకు టీ / నీరు:**
ఇది మూత్ర విసర్జన ద్వారా యూరిక్ యాసిడ్ ని తగ్గించడంలో సహాయపడుతుంది.


నివారణకు ఆహార జాగ్రత్తలు:

1. ప్యూరిన్ ఎక్కువగా ఉన్న ఆహారాల
మటన్, కాకర, కాళ్ళ సూప్
ఆకుకూరలలో కాలీఫ్లవర్ స్పినాచ్ ఎక్కువగా తీసుకోవద్దు
మద్యం, బీర్లు, ఫిజీ డ్రింక్స్
2. అధిక ప్రోటీన్ డైటట్ (బలం లేకపోతే)
3. నీటిని ఎక్కువగా తాగాలి (రోజుకి కనీసం 3–4 లీటర్లు).

**చిట్కాలు:**
ఉదయం లేచిన వెంటనే లేత గోధుమ గంజి తాగడం మంచిది.
రోజుకు కనీసం ఐదు 5 నిమిషాలు నడవడం

**మసాజ్:**
మహా నారాయణ తైలం తో గోరువెచ్చని మసాజ్ చేయవచ్చు. మీరు మీ దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను సంప్రదించి మందులను వాడుకోవాలి మీ డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి

## జగన్ ప్రభుత్వం నిర్వాకంతోనే రాష్ట్రంలో మెడికల్ కాలేజిల పరిస్థితి అగమ్య గోచారంగా తయారయింది :అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి.



జనసముద్రంన్యూస్: బిక్కవోలు,సెప్టెంబర్:09

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలుమండలం,బిక్కవోలు గ్రామంలో ఎంపీడీవో కార్యాలయంలో అనపర్తి శాసనసభ సభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ

గత వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి తప్పిదం వల్ల రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ముందుకు వెళితే గొయ్యి వెనక్కి వెళితే నుయ్యి అనే చందంగా మెడికల్ కాలేజీ ల పరిస్థితి సృష్టించారని,రాష్ట్రంలో ఒకేసారి 17 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడం సాధ్యం కాదంటూ ఆనాడు అధికారులు చెప్పినా జగన్ పట్టించుకోలేదని,వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి ఆర్భాటంగా 17 కళాశాలలకు శంకుస్థాపన చేసి ,2023 డిసెంబర్ నాటికి మెడికల్ కళాశాలలు పూర్తి చేస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చలేదని,మెడికల్ కళాశాలలు నిర్మించేందుకు ఏ శాఖ అప్పు ఇవ్వలేదన్నారు,చివరకు నాబార్డ్ నుంచి 3,400 కోట్లు లోన్ మంజూరు చేస్తే దానిలో ఎంత ఖర్చు పెట్టారో సమాధానం చెప్పాలని,ఎన్నికలు అయిన తర్వాత కూటమి ప్రభుత్వం పాడేరు మెడికల్ కళాశాలను పూర్తి చేసి ప్రారంభించింది,10 మెడికల్ కళాశాల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది జగన్మోహన్ రెడ్డి వల్ల రాష్ట్రం ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉండటం తో మెడికల్ కళాశాల ఏర్పాటుకు రూ.6 వేల కోట్లు సమీకరించడం సాధ్యం కాదని,చిలకలూరిపేట,అమలాపురం మెడికల్ కాలేజ్ ల పరిస్థితి ఏమిటని మాజీ ముఖ్యమంత్రి జగన్ నియోజకవర్గమైన పులివెందులలో మెడికల్ కాలేజీ పూర్తి చేశామన్నారు

దానిపరిస్థితిఏంటనిప్రశ్నించారు.మెడికల్ కళాశాలను ఏ విధంగా అయినా పూర్తి చేయాలని ఆలోచనతో కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని,మంగళగిరిలో ఎయిమ్స్ 17 నెలల్లో కూటమి ప్రభుత్వం పూర్తి చేశారని,అధికారంలో ఉండగా వైసిపి ఎందుకు మెడికల్ కళాశాలను పూర్తి చేయలేకపోయిందో చెప్పాలనిడిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఎంసి చైర్మన్,ఎంపీపీ,ఎంపీటీసీలు,బిక్కవోలు, కొంకుదురు గ్రామాల ఎన్ డి ఏ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 09.**

అండర్ 14 సాఫ్ట్ బాల్ ఉమ్మడి గుంటూరు జిల్లా సెలక్షన్, రొంపిచర్ల జడ్పీ హైస్కూల్ ఆవరణంలో జరిగాయి. ఈ పోటీలకు ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి సుమారు 175 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ యొక్క సెలక్షన్లకు రాష్ట్ర సాఫ్ట్ బాల్ ఆర్గనైజర్ సెక్రెటరీ పి.నరసింహారెడ్డి, గుంటూరు జిల్లా సాఫ్ట్ బాల్ సెక్రటరీ పి.సామంత రెడ్డి మరియు గుంటూరు జిల్లా సాఫ్ట్ బాల్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సెలక్షన్లలో మాచర్ల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు ఎంపికయ్యారు. బాలుర విభాగంలో మత్తే భూపేంద్ర కుమార్, అందుగుల అగస్త్య ఆనంద్, యశ్వంత్ కుమార్, స్టాండ్ బాయ్ గా శ్రీహరి, ఎంపికయ్యారు. అలాగే బాలికల విభాగంలో మత్తే విజయలక్ష్మి ఎంపికైంది. వీరు అక్టోబర్ నెలలో విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొంటారని,ఈ సందర్భంగా సాఫ్ట్ బాల్ పోటీలలో ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ తుమ్మ సుజాత స్కూల్ ఆవరణంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సిస్టర్ తుమ్మ సుజాత మాట్లాడుతూ, పోటీలకు ఎంపికైన విద్యార్థులందరూ, రాష్ట్రస్థాయి పోటీలలో బాగా ఆడాలని, అలాగే జాతీయస్థాయిలో కూడా ఎంపికవ్వాలని ఆకాంక్షించారు.

ఈ యొక్క కార్యక్రమంలో సిస్టర్ శ్వేత, సంతోష్, పిఈటీ మత్తే కుమార్, వెంకటేష్, రత్న ప్రకాష్, వినేష్, చౌర రాజు, వరప్రసాద్, ప్రతాపు, నాగేశ్వరరావు, శ్రీను, మధురవాణి, అనూష, సబితా, మెర్సి, శ్రీదేవి, వర్షిని, మరియు విద్యార్థులందరూ పాల్గొన్నారు.

# ఉనికి కోసం ఫేక్ పార్టీ విన్యాసాలు

**- రైతులను విమర్శించేందుకు వెళ్లేందుకు కూడా సెట్టింగ్లు వేసుకున్న మీరా రైతుల గురించి మాట్లాడేది?**

**- రాష్ట్ర రైతుల కోసం అన్ని విధాలా కృషి చేస్తుంది కూటమి ప్రభుత్వమే,,,**



**జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 09.**

ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని, రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కోసం వైసీపీ చేస్తున్న విన్యాసాలు ప్రజలు గమనిస్తున్నారు,,,

కూటమి ప్రభుత్వంలో గతంలో కంటే అధికంగా రైతులు ఎరువులు వినియోగిస్తున్నారు,,లి

రైతులకు కావలసిన అన్ని రకాల ఎరువులు,యూరియా అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది,,,

రైతుల కోసం ప్రభుత్వం అనేక విధాలుగా ముందుకు వస్తుంటే, డ్రామా పార్టీ రోడ్డు మీదికి వచ్చి కొత్త డ్రామాకు తెర తీశారు,,,

ఉత్పత్తికంటేవినియోగంఅధికమైనప్పుడువినియోగదారుల కు కావలసిన సరఫరా చేయడంలో కూటమి ప్రభుత్వం వేగంగా స్పందిస్తుంది,,

పొలాల్లో అడుగుపెడితే కాలు కి బురదవుతుందని కార్పెట్ వేసుకున్న కార్పొరేట్ డ్రామా పార్టీకి రైతుల బాధలు తెలుసా,,,

వైసిపి పార్టీ రాజకీయ ఉనికి కోసం వై చీప్ పార్టీ గా మారిపోయింది,,,

రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది,, వారికి కావలసినఎరువులసరఫరా అధికంగానే అందించేందుకు యుద్ధ ప్రాతిపదికత చర్యలు చేపట్టాం,,,

ఇలాంటిడ్రామాలు, విన్యాసాలు, చౌకబారు రాజకీయాలు ఎన్ని చేసినా భవిష్యత్తులో ప్రతిపక్ష హోదా కోసమే వైసీపీ పోరాడాల్సి ఉంటుంది

రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు

# చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆదేశాల మేరకు బోడ నాగభూషణం ఆధ్వర్యంలో స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు.



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 09**

ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ మాట్లాడుతూ మన దగ్గర ఉండే ఏటీఎం కార్డుల్లానే స్మార్ట్ రేషన్ కార్డులను కుటుంబ సభ్యుల వివరాలు ఈ కార్డుపై ఉండేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు.క్యూఆర్ కోడ్ (క్రోడ్ ) స్కాన్ చేస్తే గడిచిన ఆరు నెలలుగా తీసుకున్న రేషన్ వివరాలు కనిపిస్తాయని అనీష్ అన్నారు.

దేశంలో ఎక్కడ్కెనా రేషన్ తీసుకునేలా ఈ కార్డు ద్వారా కూటమి ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని అనీష్ అన్నారు

ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ ముళ్ళగిరి అచ్చయ్య, ఎస్సీ సెల్ టౌన్ కార్యదర్శి బోడా లిసాగర్, పీగ నాగేంద్ర, సురేంద్ర,సచివాలయకార్యదర్శిగంగాభవాని ,సచివాలయ సిబ్బంది సిద్ధిక్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీధర్ ను పరామర్శించిన మండిపల్లి హరిత అమ్మ

**చిన్నమండెం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 9**

మండలం,భోరెడ్డి గారి పల్లెకు చెందిన శ్రీధర్ కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగి కడపలోవిశ్రాంతితీసుకుంటున్న..శ్రీధర్ను..మంగళవార ం రోజు సాయంత్రం పరామర్శించి ధైర్యం చెప్పిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ



# , వీరభద్రస్వామి శివాలయంలో యువనేత మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి ప్రత్యేక పూజలు



**రాయచోటి, జనసముద్రం న్యూస్ సెప్టెంబర్,09.**

రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు యువనేత మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి రాయచోటి శ్రీ వీరభద్రస్వామి గుడిలో శివాలయంలోని శివలింగానికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా, ఆలయ అర్చకులు యువనేతకు ఘనస్వాగతం పలికారు.

అనంతరం ఆలయ అర్చకులు నిశ్చల్ నాగిరెడ్డి కి ఆశీర్వచనచేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు..

# పలు సమస్యలతో అల్లాడుతున్న గన్నవరం ఇస్లాంపేట ముస్లింలు.

**గన్నవరం నియోజకవర్గం(జనసముద్రం న్యూస్)**

గన్నవరం ఇస్లాంపేట వాసులకు త్రాగునీరు గత కొన్ని సంవత్సరములు నుండి త్రాగునీరు అందక అల్లాడుతున్న ముస్లింలు, ఇస్లాంపేటలో స్వైర విహారం చేస్తున్న పందులు వీధి కుక్కలు డ్రైనేజీ సమస్యలపై గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య వినతి పత్రం అందజేసిన ముస్లిం పెద్దలు, తక్షణమే స్పందించిన గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య తక్షణమే సమస్యలపై పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడంతో కృతజ్ఞతలు తెలిపిన ముస్లిం పెద్దలు



# 48వ వార్డులో వెలగని వీధి దీపాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**- వీధి దీపాలు వెలగకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేసిన గంకల కవిత అప్పారావు యాదవ్**

**- వారం రోజులు గడుస్తున్నపట్టకి అధికారుల నుంచి స్పందన కరువైందని తీవ్ర ఆవేదన వ్యక్త పరిచిన గంకల**

**- గుడ్ మార్నింగ్ గంకల పిర్యాదు మేరకు వార్డు అంతటా రాత్రి వేళలో ఆకస్మిక పర్యటన చేసిన గంకల**



**జనసముద్రం న్యూస్,కప్పరాడ,, కంచర పాలెం,విశాఖపట్నం,09సెప్టెంబర్,**

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 48వ వార్డులో జీవీఎంసీ 48వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు సోమవారం నాడు మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ఆకస్మికంగా వార్డులో గల బాపూజీ నగర్,రామకృష్ణ నగర్ ,నీలకంఠ నగర్,శ్రీనివాస్ నగర్,శివలింగ పురం,పల్నాటి కాలనీ,న్యూ శ్రీనివాస్ నగర్, శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో పర్యటన చేశారు.ఇందులో భాగంగా గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వీధి దీపాలు సరిగ్గా వెలగడం లేదని అందిన పిర్యాదు మేరకు పలు చోట్ల వెలగని వీధి దీపాల పనితీరును గుర్తించి వాటి పనితీరుపై అసహనం వ్యక్తం చేసారు.వార్డు మొత్తం కొండవాలు ప్రాంతం కావడంతో ప్రతి రోజు పర్యటన చేస్తూ ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికి వీధి దీపాలు వెలగకపోవడం

నిర్లక్ష్యం అవ్వడం పట్ల వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికి పలు మార్లు వీధి దీపాలు వెలగడం లేదని, నూతన వీధి దీపాలు ఏర్పాటు చేయాలనీ పిర్యాదు చేసినప్పటికి ఇప్పటివరకు అధికారులు కనీసం పర్యటన కూడా చేయలేదని తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.ముఖ్యంగా 255,91,75 కలిగిన ఒక్కొక్క ట్రాన్స్ఫార్మర్ పరిధిలో సుమారు 10 నుంచి 20 వీధి దీపాలు వెలగడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కొండ ప్రాంతంలో ఎక్కువ లైటింగ్ కొరకు ఏర్పాటు చేసిన రింగ్ పోల్స్ కూడా వెలగకపోవడంతో ప్రజలు ఏ విధంగా చీకటిలో ప్రయాణం చేయాలని ప్రశ్నించారు. కొండ ప్రాంతం మరియు వర్షాకాల పరిస్థితిలో చీకటి ప్రదేశంలో పాములు,

కీటకాలు,ఆకతాయిల ఆగడాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ ఇబ్బందులు అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి వార్డులో వీధి దీపాలు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని లేని పక్షంలో నిరసన చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా గంకల మాట్లాడుతూ గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వీధి దీపాలు సరిగ్గా వెలగడం లేదని అందిన పిర్యాదు మేరకు వార్డులో పరిశీలన చేసి వీధి దీపాల పనితీరు పై అసహనం వ్యక్తం చేయడం జరిగిందని,ఇప్పటికి రెండు సార్లు ఇటువంటి ఇబ్బంది గమనించడం జరిగిందని,వార్డు మొత్తం కొండవాలు ప్రాంతం కావడంతో ప్రతి రోజు పర్యటన చేస్తూ ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికి వీధి దీపాలు వెలగకపోవడం నిర్లక్ష్యం అవ్వడం పట్ల వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వృద్ధులు,వికలాంగులు, మహిళలు,పిల్లలు వీధి దీపాలు వెలగకపోవడం పట్ల ఇబ్బందులు పడుతున్నారని,ప్రస్తుత వర్షకాలం దృష్యా కొండవాలు ప్రాంతం కావడంతో విష సర్పాలు,అకతాయిల చేష్టలు ఎక్కువ అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు.తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి వార్డులో వీధి దీపాలు సమస్యకు పరిష్కారం చూపాలని లేకుంటే ఉన్నత అధికారులకు పిర్యాదు అందిస్తానని,నిరసన చేస్తానని అన్నారు.రాత్రి వేళలో వార్డు ప్రజల సమస్యకు పర్యటన చేసి పరిష్కార దిశగా హామీ ఇచ్చినందుకు వార్డు ప్రజలు గంకల కవిత అప్పారావు పట్ల అభినందనలు తెలిపారు.

# ఐఏఎస్ కావాలన్నది నా గోల్ : సమీరా

## 10వ తరగతిలో జిల్లా స్థాయి లో, రాష్ట్ర స్థాయి 2వ స్థానంలో నిలిచిన షేక్ సమీరా

**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 09:**

మాచర్ల చరిత్రలోనే 10వ తరగతిలో ఇంతవరకు ఏ విద్యార్థి తెచ్చుకోనటువంటి మార్కులు తెచ్చుకొని జిల్లాలో 2వస్థానంలో ఉండి, రాష్ట్రంలో కూడా 2వ స్థానంలో నిలిచిన షేక్ సమీరా మాచర్ల పట్టణంలోని జడ్పీ గర్ల్స్ హై స్కూల్ లో ఏడవ తరగతి లో చేరి ఈ విజయాన్ని కైవసం చేసుకుని ఇటు తల్లిదండ్రులకు, అటు ఉపాధ్యాయులకు,చదువుకున్న స్కూల్ కి ఉంటున్న పట్టణానికి అలాగే పల్నాడు జిల్లాకి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణం గా నిలిచి ,రేపటి తరం విద్యార్థులకు ఒక ప్రేరణ గా నిలిచింది. చిన్న తనం నుండి చదువు తో పాటు , వ్యాసరచన, వక్తృత్వం డ్రాయింగ్ , క్విజ్,& టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ చూపించి మల్టీ టాస్కర్ గా ప్రత్యేకత చాటుకుంది. అంతే కాకుండా నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ (యన్ఎమ్ఎస్ ఎస్)ను 2022, 2023 లో సాధించింది. 2024 లో కౌశల్ క్విజ్ లో స్టేట్ లెవెల్ ప్రైజ్ , చెకుముకి టాలెంట్ టెస్ట్ & క్విజ్ లో స్టేట్ లెవెల్ ప్రైజ్, 2023 లో కౌశల్ జిల్లా లెవెల్ ప్రైజ్ ,2025 లోబ్రెయిన్ ఆఫ్ పల్నాడు, జిల్లా లెవెల్ టాలెంట్ టెస్ట్ లో మెరిట్ సర్టిఫికెట్ పొందింది.(రాంసా ఫౌండేషన్ నిర్వహణ ) 2024 లొ నేషనల్ గ్రీన్ కాప్స్ ( యన్జీసి ) వారు ఎర్త్ డే సందర్భంగా నిర్వహించిన ఎస్సే రైటింగ్, డ్రాయింగ్ లో జిల్లా లెవెల్ మొదటి స్థానంలో నిలిచింది. రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారు గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన ఎస్సే రైటింగ్ లో సెకండ్ ప్రైజ్ గెలుపొందింది. రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారు నిర్వహించే రోటరీ యూత్ యాక్టివిటీస్ లో, ఎస్సే రైటింగ్, డ్రాయింగ్,వక్తృత్వం పోటీలలో గత నాలుగు సంవత్సరాలుగా అనేక బహుమతులు పొందిన బహుముఖ ప్రజ్ఞాశాలి. వరల్డ్ ఓజోన్ డే సందర్భంగా అపోస్ట్ వారు నిర్వహించిన ఎస్సే రైటింగ్ కాంపిటీషన్స్ లో మండల లెవెల్ లో మొదటి స్థానం. జిల్లా వ్యాప్తంగా జరిగే గ్రంథాలయ వారోత్సవాల లో(54 వ, 55వ) డిబేట్, హ్యాండీ క్రాఫ్ట్ అంశాలలో బహుమతులు గెలుపొందింది.

చిన్న మెకానిక్, ఎలెక్ట్రిక్ లాంటి చిన్న చిన్న పనులు చేస్తూ ముగ్గురు పిల్లలు, భార్య, తల్లి మొత్తం 6 గురు సభ్యులను పొటిస్తున్న జాన్ పెద్ద కూతురే సమీరా. నాన్న ఆశయాల సాధన కోసం , నిరంతర కృషి చేసి విజయం సాధించినది. తనలోని జిజ్ఞాస ను గుర్తించి స్కూల్ లో జాయిన్ అయిన దగ్గరి నుండి వివిధ పోటీలకు దగ్గరుండి విశాఖ పట్టణం, విజయవాడ,గుంటూరు,నరసరావు పేట,పిడుగురాళ్ల, ఇలా అనేక ప్రాంతాలకు,వెళ్ళి ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యే , డిఈవో లు,డిప్యూటీ లు అనేక గొప్ప వ్యక్తులు, వక్తలను ,వివిధ ప్రాంతాల స్టూడెంట్స్ ను కలిసి,వారి అనుభవాలు తెలుసుకునేలా చేసి విషయ పరిజ్ఞానం పెంచుకోగలిగానని, ప్రతి విద్యార్థి విజయం,విజ్ఞానం వెనుక స్పూర్తి కలిగించి ఒక టీచర్ ఉంటారని అలా నాకు స్పూర్తి కలిగించిన ఫేవరేట్ టీచర్ మా అయేషా సుల్తానా అని, ఈ సందర్భంగా టీచర్ కి కృతజ్ఞతలు తెలిపింది. స్టేట్ లో సెకండ్ రావడం నాకు ఎంతో సంతోషంగా ఉందని,తన తల్లి దండ్రుల ఆనందానికి అవధులు లేవని , నా ఈ విజయాల వెనుక తల్లిదండ్రులు కష్టం,హెచ్ ఎం ప్రోత్సాహం, సబ్జెక్ట్ లో సందేహాలు తీర్చే ఉపాధ్యాయుల





సహకారం ఉందని వారందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని తెలిపింది. ఐఏఎస్ కావాలన్నది తన గోల్ అని పై చదువుల విషయంలో ఫైనాన్షియల్ సపోర్ట్ చేస్తే ఐఏఎస్ అయ్యి పేదలకు సహాయ సహకారాలు అందించి పల్నాడు ప్రాంత అభివృద్ధి కి కృషి చేస్తానని, ఈవిషయంలో ఎడ్యుకేషన్ మినిస్టర్, కలెక్టర్, ఎమ్మెల్యే, డిఈఓ చొరవ తీసుకొని ప్రభుత్వం తరపున సహాయం కోరుకుంటున్నా అని అంటుంది. ఇలాంటి టాలెంట్ కలిగిన వారిని ప్రోత్సహించి దేశ భవిష్యత్తు బాగుంటుందని సమీరా కు సహాయం అందాలని కోరుకుంటూ ... భవిష్యత్తులో తాను అనుకున్న లక్ష్యాలు సాధించాలని ఆశిస్తున్నాం.

# క్లస్టర్ ఉపాధ్యాయులకు శాశ్వత స్థానాలు కల్పించాలి: ఏపీ యుఎస్ సంఘాలు డిమాండ్

**కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 9**

స్థానిక భవనం రాయచోటి నందు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నరసింహులు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగినది. సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ క్లస్టర్ ఉపాధ్యాయులుగా నియమితులైన(ఇంగ్లీష్ మ్యాథమెటిక్స్) వీరికి డీఎస్సీ ద్వారా వచ్చే ఉపాధ్యాయుల కన్నా ముందే శాశ్వత స్థానాల్లో నియమించాలని కోరుచున్నాం.

ఇప్పటివరకు మిగిలిపోయిన లాంగ్వేజ్ పండిట్లను చేసి వారికి శాశ్వత స్థానాలు కేటాయించాలని తెలియజేశారు. ఏపీ యుఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులునరసింహులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను వెంటనే మంజూరు చేయాలని తెలియజేశాడు.

ఏపీ యుఎస్ గౌరవ అధ్యక్షులు పరశురామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి మాట్లాడుతూ2003 డీఎస్సీఉపాధ్యాయులకుపాతపెన్షన్ వర్తింపజేయాలని



తెలియజేశారు.

జిల్లా సహధ్యక్షులు జి నాగేంద్రబాబు మాట్లాడుతూ హై స్కూల్ ప్లస్ పాఠశాలలో రెగ్యులర్ ప్రాతిపదికన నియమాలు చేపట్టాలని తెలియజేశారు. రాష్ట్ర సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ ఇటీవల బదిలీ పొంది అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకుడిఎస్సీద్వారావచ్చే ఉపాధ్యాయులను వారి స్థానంలో కేటాయించాలని కోరారు.

అన్నమయ్య జిల్లా నందు చేరడానికి వచ్చిన ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వారి చేతుల మీదుగా కండువా వేసి యూనియన్ లోకి ఆహ్వానించారు.

భూషణయ్య, నాగరాజు, సుబ్బయ్య ,మద్దయ్య, మల్లికార్జున శెట్టి సి ఎచ్ రమణ, నాగేంద్ర ప్రసాద్. ఎస్ నాగేంద్రబాబు, ఆంజనేయులు, ఓబులేసు, జనార్ధన్, ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, బాలాజీ, నరేంద్ర, శ్రీనివాసులు వెంకటయ్య రామ్మోహన్ మధుమతి తదితరులు హాజరయ్యారు.

# దోమల నిర్మూలనకు మలాథిన్ పిచికారి.

**గన్నవరం,నియోజకవర్గం (జనసముద్రం న్యూస్ )**

కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, బుద్ధవరం పంచాయతీ లో దోమల నియంత్రణకు మలాథిన్ మందునుపిచికారి చేసే కార్యక్రమాన్ని మంగళవారం సర్పంచ్ బడుగు బాలమ్మ, పాలకేంద్రం అధ్యక్షులు జి. నరేంద్ర ప్రారంభించారు. రమణమ్మ చెరువు, దళిత వాడ ఏరియాలో మురుగు కాలువలతో పాటు ఖాళీగా ఉన్న స్థలాల్లో పెరిగిన మొక్కల్లోనూ, ప్రభుత్వ హాస్టళ్లు స్కూళ్లలోనూ దోమల నిర్మూలన కోసం మందును చెల్లించారు. ఈ సందర్భంగా బాలమ్మ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న దాదాజీ గూడెం, రాజీవ్ కాలనీ, పామర్తి నగర్ సెంటర్, బుద్ధవరం ఏరియాలో పూర్తిగా దోమల మందు పిచికారి చేస్తామని చెప్పారు. మురుగు కాలవల్లో నీరు నిలబడకుండా డ్రైన్లను శుభ్రం చేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దొరబాబు, పంచాయతీ సెక్రటరీ ప్రసాద్, సిబ్బంది రామారావు తదితరులు పాల్గొన్నారు.



# జడలు విప్పిన బ్లాక్ మార్కెట్
# రైతులకు అండగా వైఎస్ఆర్సిపి

జనసముద్రం న్యూస్
పల్నాడు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9.

రాష్ట్రంలో యూరియా కోసం ఎరువుల కోసం రైతులు గత కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతుంటే చంద్రబాబు ప్రభుత్వం ఆ సమస్యలను రైతులతో కలిసి అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళటానికి మంగళవారం నాడు (09.09.2025) వైయస్సార్ సిపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆర్డీవోలకు వినతి పత్రాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక మాచర్ల మాజీ శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కార్యక్రమంలో పాల్గొనకుండా హౌస్ అరెస్టు చేయడం జరిగింది. మంగళవారం నాడు స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులు సంక్షోభంలో ఉంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గానీ వ్యవసాయ శాఖ మంత్రి కీ ఏమాత్రం చీమకుట్టినట్లు కూడా లేదు అని తెలిపారు. రైతులు ఎరువుల కొరకు క్యూలో నిలబడితే దాన్ని రైతులు బఫే భోజనంతో పోల్చిన వ్యవసాయ మంత్రి ఆ పదవిలో కొనసాగేందుకు అర్హుడేనా?? రైతులు ఇబ్బందులు పడుతుంటే ఆయనకు భోజనం గుర్తుకు రావటం శోచనీయమని తెలిపారు. మానవత్వం లేకుండా అవమానకరంగా మాట్లాడటం దారుణమని రాష్ట్రానికి వచ్చిన ఎరువులలో అధిక శాతం ప్రైవేటుకు మళ్ళించటం వల్లే సమస్య వచ్చిందని , సహజంగా రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను 50 శాతం ప్రభుత్వం ఆధీనంలోని మార్క్ఫెడ్ కు 50% ప్రైవేటుకు కేటాయిస్తారు. ఎరువులను ప్రభుత్వ రంగంలోని పనిచేసే వాటికి ప్రైవేట్ కేటాయించిన ఎరువులను ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు పంపిణీ చేస్తారు. అలా కాకుండా మార్క్ ఫెడ్ కు ఇవ్వాల్సిన 50% ఎరువులను తగ్గించి ప్రైవేటుకు కేటాయించటం బాధాకరమని తెలిపారు. ప్రైవేట్ కి ఇచ్చిన యూరియాను బ్లాక్ చేసి బస్తా రూ.270 ఉంటే, దాన్ని రూ.450నుండి 600 కు అమ్ముతున్నారని తెలిపారు. రైతులను పీల్చి పిప్పి చేసి అధిక ధరలకు అమ్మిన యూరియా సొమ్ము ఎవరి జేబులోకి చేరుతుందని ప్రశ్నించారు. ఏటా 6 నుండి 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వినియోగం ఉంటుందని అందుకే ప్రైవేట్ కి



ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఉంది అని తెలిపారు. సుమారు రూ.250 నుండి రూ.300 కోట్ల వరకు స్కాం చేశారని తెలిపారు.
వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన గ్రామ వార్డు సచివాలయ సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించుకోవడం , రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వాటి ద్వారా రైతులకు కావలసిన ఎరువులను అందించాలని తెలిపారు. గత ప్రభుత్వంలో వాణిజ్య పంటలకు నాన్ కమర్షియల్ పంటలకు ప్రాధాన్యత కల్పించడం జరిగిందని తెలిపారు.

# చిక్కవరం గ్రామంలో ఘనంగా మరియ తల్లి జన్మదిన వేడుకలు

గన్నవరం నియోజకవర్గం (జనసముద్రం న్యూస్)

గన్నవరం మండలం చిక్కవరం గ్రామంలో తిరుకుటుంబ దేవాలయంలో ఘనంగా మరియమ్మ తల్లి జన్మదిన వేడుకలు జరిగాయి. కొండపావులూరు విచారణ కర్తలు ఫాదర్ తోకల సురేష్ ఆగస్టు 30వ తారీఖున మరియ తల్లి జెండాను ఆవిష్కరించి తొమ్మిది రోజుల పాటు నవదిన ప్రార్థనలను దివ్యవలి పూజలు సమర్పించారు. సోమవారం రోజున మరియమ్మ తల్లి జన్మదిన వేడుకలు విచారణ కర్తలు ఫాదర్ తోకల సురేష్, సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.దివ్యబలి పూజ సమర్పించడానికి ముఖ్య అతిథిగా చిల్లకల్లు ఫాదర్:కూరపాటి బాలయేసు పాల్గొన్నారు. తీరు కుటుంబ దేవాలయంలో బాల యేసు ఫాదర్, రత్న కిషోర్ ఫాదర్, సురేష్ ఫాదర్ దివ్యబలి పూజ సమర్పించారు దివ్యబలి పూజలో మరియమ్మ తల్లి పడిన కష్టాలను,వేదనలను చిక్కవరం సంఘస్తులకు క్రైస్తవ విశ్వాసులకు వివరించిన బాలయేసు ఫాదర్ దివ్యబలి పూజ అనంతరం తిరుకుటుంబ దేవాలయంలో కేక్ కట్ చేసి మరియమ్మ తల్లికి శుభాకాంక్షలు ఫాదర్స్, మరియదళ సభ్యులు



తెలిపారు. తరువాత ఫాదర్స్ కి మరియదళ సభ్యులు, సంఘ పెద్దలు, డాన్ బాస్కో యూత్ సభ్యులు సన్మానం చేశారు. చిన్నారులు నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.చిక్కవరం పురవీధులలో టపాసులు కాల్చుతూ అంగరంగ వైభవంగా మరియమ్మ తల్లి తేరు ప్రదక్షణ జరిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, మరియదళ సభ్యులు, డాన్ బాస్కో యూత్ సభ్యులు, చిక్కవరం క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

# సేంద్రీయ, నానో ఎరువుల వినియోగము అలవరచుకోవాలి
# లక్కిరెడ్డిపల్లి తాసిల్దార్ క్రాంతికుమార్



లక్కిరెడ్డిపల్లి:: జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 9

రైతులకు నానో, జీవన ఎరువుల వినియోగంపై వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు మంగళవారం మద్దిరేవుల గ్రామంలోని ఈడిగపల్లి లోని సచివాలయం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ, యూరియా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రసాయన ఎరువులు అధికంగా వాడటం వల్ల భూములు సారాన్ని కోల్పోతున్నాయని, అందుకే రైతులుసేంద్రీయ,నానో,జీవనఎరువులనువినియోగించాలని సూచించారు. మండలం లో యూరియా కొరత లేదు అని అన్నారు యూరియా ఎకరానికి 1.5 మూట

మాత్రమే వాడుకోవాలి అని తెలియచేసారు. పంట పెట్టిన ప్రతి రైతుకు యూరియా కొరత లేకుండా వుంది అని తెలియచేసారు. సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ, హార్టికల్చర్ అధికారి మల్లికార్జున, టిడిపి నాయకులు బాబుల్‌రెడ్డి, రాధాకృష్ణ,ఆంజనేయులు, రవి కుమార్ రెడ్డి, మల్లీ, చంద్రయ్య రైతులు పాల్గొన్నారు.

# లింగపాలెం మండలం తోచలక గ్రామంలో
# రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్

సెప్టెంబర్ 09 జనసముద్రం న్యూస్
చింతలపూడి ప్రతినిధి

గత 25 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని లింగపాలెం నుంచి తోచిలక కొణిజర్ల మీదుగా ధర్మాజీగూడెం రోడ్డు ఇప్పుడు నూతన నిర్మాణానికి శాసనసభ్యులుసొంగారోషన్ కుమార్ నిర్విరామమైన కృషితో సిద్ధమవుతుంది,
అందులో భాగంగా 6 కిలోమీటర్ల దూరం, 3 కోట్ల 75 లక్షల నిర్మాణ వ్యయం తో నిర్మించబోతున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ 25 సంవత్సరాల తర్వాత వారి గ్రామానికి నాణ్యమైన రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన జరగటంతో గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు పండుగ వాతావరణం మధ్య
శాసనసభ్యులువారికిపూలాభిషేకంతో,పాలాభిషేకం తోఘనస్వాగతంతోతోచిలకగ్రామానికిఆహ్వానించారు , ఈ సందర్భంగా మొదటగా శాసనసభ్యులు వారు అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు,
ఆ తర్వాత శాసనసభ్యులు వారిని మేళ తాళాలతో డీజే శబ్దాలతో ర్యాలీగా తీసుకెళ్లారు,

శాసన సభ్యులు మాట్లాడుతూ...

ఇది నా సొంత మండలం, నా సొంత ఊరు, అన్నిటితోపాటు ఈ రోడ్డు నిర్మాణానికి కూడా ప్రారంభ పనులు చేపట్టడం చాలా సంతోషంగా ఉంది,
ఏదైతే మొట్టమొదటిసారిగా ఇదే గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో ఇచ్చిన మాట ఉందో ఆ మాటను నిలబెట్టుకున్నందుకు చాలా సంతోషపడుతున్నాను,



అందుకుగాను
ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్
విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను,
ఈ మండలంలో ఏ కార్యక్రమం చేపట్టిన కూటమి నాయకులు,కార్యకర్తలు, ప్రజలు,ఆడపడుచులు వారి భుజ స్కందాల మీద పెట్టుకొని కార్యక్రమం విజయవంతం చేస్తారు,
అందుకుగాను అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని తెలియజేశారు,
ముఖ్యంగా రైతులకు యూరియా అందుబాటులో లేదని రైతులు నష్టపోతున్నారని వైసీపీ మూకలు చేస్తున్న అల్లరిని ఎవరు పట్టించుకోనవసరం లేదని ఈరోజు అన్నిచోట్ల రైతన్నలకు కావలసిన యూరియా సరిపడినంత ఉందని రైతన్నలు ఎవరూ కూడా అధైర్య పడనవసరం లేదని,ఎవరి మాయ మాటలు నమ్మనవసరం లేదని ధైర్యం చెప్పారు,
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ పథకాలన్నీ



నెరవేర్చిఈరోజుప్రజలమనసుగెలుచుకుందని,ఈమధ్య తీసిన మెగా డీఎస్సీ ఎంతోమంది భవిష్యత్తు ఉపాధ్యాయులను భావితరాలకు అందించిందని
స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు మనోధైర్యాన్ని నింపి, వారందరూ ఈ పథకాన్ని చాలా సంతోషంగా ఉపయోగించుకుంటున్నారని,తెలియజేశారు,
చివరగా ఇది మంచి ప్రభుత్వం ఇది ప్రజల ప్రభుత్వంకార్యకర్తేఅధినేతగాఆలోచించే ప్రభుత్వమని తెలియజేశారు,
కష్టపడే కార్యకర్తకు ఎప్పటికైనా గుర్తింపు లభించడం తధ్యమని అప్పటివరకు ఓపికతో ఉండి పార్టీకి నిస్వార్థమైన సేవను అందించాలని తెలియజేశారు,
చివరగా ఇంత మంచి కార్యక్రమం నిర్వహించి, నాకు ఇంత ఘన స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు శభాకాంక్షలు తెలియజేస్తున్నాను,
ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,ఆడపడుచులు,భారీ ఎత్తున పాల్గొని దిగ్విజవంతం చేశారు.

# ఈఓఐ పేరుతో స్టీల్ ప్లాంట్ అమ్మకం ఆపాలి : సిపిఎం డిమాండ్

జనసముద్రం న్యూస్, మద్దిల పాలెం,విశాఖపట్నం,సెప్టెంబర్9



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను ఈవోఐ పేరుతో 44 భాగాలుగా చేసి అమ్మడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది తక్షణం ఈ విధానం ఆపాలని డిమాండ్ చేసింది.
మంగళవారం సాయంత్రం మద్దిలపాలెం ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టింది.
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్కే ఎస్ వి కుమార్ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ని పరిరక్షిస్తాం అన్న కూటమి ప్రభుత్వం నేడు ఈఓఐ పేరుతో మోడీ ప్రభుత్వం 44 విభాగాలుగా ప్రైవేట్ వాళ్ళకి కట్టబెట్టడానికి ప్రయత్నం చేస్తుంటే అడ్డుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలని, ఈ ఓ ఐ పేరుతో ప్రైవేటీకరణ చర్యలు ఆపాలని, ఇప్పటికే తొలగించిన కాంట్రాక్ట్ కార్మికుల్ని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, పర్మినెంట్ కార్మికులకు పూర్తిస్థాయిలో జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11 వ తారీఖున సాయంత్రం ఐదు గంటలకు కొత్త గాజువాక జంక్షన్ నుండి పాత గాజువాక వరకు భారీ ప్రదర్శన నిర్వహిస్తుందన్నారు. అనంతరం జరిగే బహిరంగ సభలో ప్రధాన వక్తగా సిపిఐఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సభను విశాఖపట్నం ప్రజానీకం జయప్రదం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం జోన్ కార్యదర్శి వి కృష్ణారావు, నాయకులు కే కుమారి, చంటి, పి వెంకట్రావు, కొండమ్మ, భారతి తదితరులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ కార్యకర్తలకు ఇవ్వలేని భరోసా జనసేన పార్టీ ఇస్తుంది:
# కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ.



హనుమాన్ జంక్షన్,
సెప్టెంబర్ 09 ( జన సముద్రం న్యూస్ )

దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీకి లేనంత భరోసా జనసేన పార్టీ కార్యకర్తలకు జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కల్పించారని కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ అన్నారు.
కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం బాపులపాడు గ్రామం ఇందిరానగర్ కు చెందిన తోట రామకృష్ణ గత కొంతకాలం క్రితం ప్రమాదవశాత్తు మరణించారు. ఆయనకు జనసేన సభ్యత్వం ఉండటంతో ఆయన కుటుంబానికి అండగా నిలబడేందుకు ఐదు లక్షల రూపాయల చెక్కును జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంపించగా దానిని కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, గన్నవరం నియోజకవర్గం సమన్వయ కర్త చలమలశెట్టి రమేష్ బాబు, కృష్ణా జిల్లా సభ్యులు చీమట రవి వర్మ చేతుల మీదుగా తోట రామకృష్ణ కుటుంబ సభ్యులకు చెక్కు అందించడం జరిగింది.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ కార్యకర్తలు ఇవ్వని భరోసా జనసేన పార్టీ కల్పిస్తుందని అంతటి గొప్ప నిర్ణయం తీసుకుని కార్యకర్తలకు అండగా నిలబడుతున్న జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు, బాపులపాడు పీఏసీఎస్ ప్రెసిడెంట్ వడ్డీ నాగేశ్వరరావు, కొత్తపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు వడ్డీ అశోక్,కాకులపాడుపీఎస్ఎస్ అధ్యక్షులు యజ్జవరపు శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ శివ లీల, తోట శ్రీరామ్, వీర మహిళలు జయరాణి, లక్ష్మి ప్రసన్న, సూర్యావతి, జనసేన వాలంటీర్ సుంకర అర్జున్, యర్రంశెట్టి బాబీ, కందుకూరు శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ల డైరెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన యాదవ నాయకులు



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 9 ద్వారకా తిరుమల ప్రతినిధి.

బడుగు బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని జిల్లా యాదవ సంఘం సెక్రెటరీ కూరాకుల వీర వెంకట సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థల డైరెక్టర్ గా నియమితులైన ముమ్మిడి చింతయ్య సక్కు కుమారి లను మంగళవారం ఉదయం వారి నివాసము వద్ద యాదవ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి దృశ్యాలువా కప్పి సత్కరించి ప్రసాదాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా యాదవ సంఘం యూత్ అధ్యక్షులు కాట్లు బాలకృష్ణ, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిటి ఒక వరం

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 9 ద్వారకాతిరుమల ప్రతినిధి.



పేదలకుముఖ్యమంత్రిసహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని చైర్మన్ బొబ్బా రాము అన్నారు. మండలంలోని రామన్నగూడెం గ్రామ పంచాయతీ దేవినేని వారి గూడెం గ్రామానికి చెందిన కమ్మ రామకృష్ణ కి స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కృషితో ముఖ్యమంత్రి సహాయనిది నుంచి వచ్చిన 81,000/- రూపాయల చెక్కును రామన్నగూడెం సొసైటీ చైర్మన్ బొబ్బా రాము చేతుల మీదుగా అందజేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు కమ్మసత్యనారాయణ, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పెండ్లి విజయ్ బాబు,పార్టీ నాయకులు పాకలపాటి మాణిక్యాల రావు, పాకాలపాటి గోపి,తదితరులు పాల్గొన్నారు.

# మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి ధన్యవాదములు తెలిపిన నాయీ బ్రాహ్మణ సంఘాలు

రాయచోటి జనసముద్రం సెప్టెంబర్ 9

"నాయీ బ్రాహ్మణ కుల వృత్తి వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్" అందించిన కూటమి ప్రభుత్వానికి, మంత్రి "మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి" కి ధన్యవాదములు తెలుపుతూ ..పట్టణం లోని స్థానిక మంగళ కాలనీ లో నాయీ బ్రాహ్మణ సంఘాలు ఏర్పాటు చేసిన అభినందన సభ నందు పాల్గొన్న టీడీపీ నాయకులు డాక్టర్ శ్రీ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" ..
ఈ సందర్భంగా లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ లో నాయీ బ్రాహ్మణులకు కూటమి ప్రభుత్వం ద్వారా ఇంకా మరిన్ని సేవలు, మరింత తోడ్పాటు అందించే విధంగా మంత్రి ప్రత్యేక



చర్యలు తీసుకొని కృషి చేయడానికి సిద్ధంగా ఉంటారనిసభాముఖంగా అందరికీ తెలియజేశారు...
నాయీ బ్రాహ్మణులకు ప్రభుత్వం తరపున మరింత లబ్ధి చేకూరే విధంగా బాధ్యత తీసుకుంటామని



ఈ సందర్భంగా తెలియజేశారు..
ఈ కార్యక్రమం లో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు....



# రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన
# లంక సత్యనారాయణ కు శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశంపార్టీ నాయకులు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 9 ద్వారకాతిరుమల ప్రతినిధి.

అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్,బహిరంగ సభ ప్రాంగణం వద్ద,నూతనం గా కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న వారు ఉండి మాజీ శాసన సభ్యులు మరియు,ఎ పి ఐ ఐ సి చైర్మన్ మంతెన రామరాజు గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు, గోపాలపురం ఎ యమ్ సి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు వున్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# డిండి ఐటీఐ కి గర్వకారణం




**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 09: డిండి :**
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి  మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐలో సహాయ శిక్షణ అధికారి ఈటీవో గా విధులు నిర్వహిస్తున్న రామవత్ శ్రీను ఐటీఐ స్కిల్ ట్రైనింగ్ 2025 అవార్డును పొందినట్లు,ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని కార్మిక ఉపాధి,శిక్షణ మరియు ఫ్యాక్టరీస్ శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా స్వీకరించినట్లు శ్రీను మంగళవారం తెలిపారు.
ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ ఈ అవార్డు అభివృద్ధి,శిక్షణా ప్రమాణాల మెరుగుదల,విద్యార్థుల శిక్షణలో చూపిన నిబద్ధతకు గుర్తింపుగా లభించిందని పేర్కొన్నారు.ఈ గౌరవం ద్వారా ప్రభుత్వ ఐటీఐ డిండి కి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు లభించిందన్నారు.ఈ సందర్భంగా శ్రీనును ఐటీఐ ప్రిన్సిపాల్,తోటి ఉపాధ్యాయులు,విద్యార్థులు అభినందించారు.
ఈ పురస్కారం సంస్థకు గర్వకారణమని కొనియాడారు.

# టీజేయూ ఆధ్వర్యంలో నిర్వహించే మీట్ ది ప్రెస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## – టీజేయూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా



**యాదాద్రి భువనగిరి జిల్లా  (సెప్టెంబర్.09)జనసముద్రం న్యూస్ :**
తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అనుబంధం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని అమీర్ పేటలో  నిర్వహిస్తున్న మీట్ ది ప్రెస్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ లీగల్ అడ్వైజర్,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ చందర్ రావు ,తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు విచ్చేస్తున్నారని,కావున యాదాద్రి జిల్లాలోని అన్ని మండలాల నుంచి  జర్నలిస్టులు హాజరై మీట్ ది ప్రెస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఆర్థిక సహాయం అందజేసిన మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు

**జనసముద్రం న్యూస్ 9 బిజినాపల్లి**
బిజినపల్లి మండలం లో మంగలి సట్ల శాంతమ్మ అనే మహిళ మరణించడం జరిగింది.
ఈ విషయం తెలుసుకున్న మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు నెల్లికంటిమహేశ్వర్ రెడ్డి  వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. మరియు వారి వెంట మంగి కురుపయ్య దాసరాజు సాయి కావలి అంజి దుస్స శివ తుమ్మల శేఖర్ మంగలి బాలరాజు వడ్డే నరసింహ గిన్నెల అంజి వెళ్లడం జరిగింది మరియు వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది



# చెట్ల పెంపకం తోనే పర్యావరణ పరిరక్షణ

## ఘనంగా ఏ పేడ్ మా కే నామ్ కార్యక్రమం






**జన సముద్రం న్యూస్, కోహెడ**
**సెప్టెంబర్ 9:( కోహెడ ప్రసాదరావు)**
చెట్ల పెంపకం తోని పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి సమతుల్యత ఉంటుందని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుల్ల అభిలాష్ అన్నారు.
సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో ని పలు ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల్లో పోలీస్ స్టేషన్లో మంగళవారం మొక్కలను నాటారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవ రోజున ప్రారంభించిన ఏక్ పెడ్ మాకే నామ్ అనే కార్యక్రమం ద్వారా తల్లి పేరుతో మొక్కను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. దేశవ్యాప్తంగా 140 కోట్ల మొక్కలను నాటే కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు ఉద్యమంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి  అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పోలీస్ స్టేషన్లో మొక్కలను నాటి అట్టి నివేదికను అందజేయాలని  ఆదేశించిన నేపథ్యంలో సిబ్బంది ఆయా కార్యాలయాల్లో మొక్కలను నాటారు. పచ్చదనంతో పర్యావరణ పరిరక్షణ తో పాటు సకాలంలో వర్షాలు కురవడం ప్రకృతి సమతుల్యంగా ఉండడం కేవలం మొక్కల పెంపకం తోన జరుగుతుందని ఈ మేరకు వక్తలు శ్లాగించారు. మండలంలోని పోలీస్ స్టేషన్ లో సిబ్బంది చెట్లు నాటారు. అలాగే సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో పాఠశాల విద్యార్థులు సిబ్బంది కలిసి మొక్కలను నాటారు.

# కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య





**జనసముద్రం న్యూస్(సెప్టెంబర్.09) ఎల్లారెడ్డిపేట**
రాజన్న సిరిసిల్ల జిల్లా. రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో వివాహిత ఇరవైని రమ్య (30) కుటుంబ కలహాలతో నేడు ఆత్మహత్యకు పాల్పడింది. ఇరవేణి కృష్ణ (32)– రమ్యలకు ముగ్గురు పిల్లలు కలరు కృష్ణ బ్రతుకుతెరువు రీత్యా 15 సంవత్సరాలగాదుబాయ్‌వెళ్లికుటుంబాన్నిపోషించుకుంటున్నాడు.స్థానికులు తెలిపిన వివరణ ప్రకారం కుటుంబంలో కొద్దిరోజులుగా కలహాలు నడుస్తున్నాయని తెలిపారు ఈరవేణి కృష్ణారి – రమ్యాలకు ముగ్గురు పిల్లలు కలరు 1)లాస్య(10).సంవత్సరాలు(2) ప్రవీణ్(8) సంవత్సరాలు. సుశాంత్(3)సంవత్సరాల పిల్లలు ఉన్నారు. నేడు ఉదయం యధావిధిగా పిల్లలను రమ్య బడులకు పంపించింది సాయంత్రం నాలుగు గంటలకు తిరిగి వచ్చి డోర్ ఓపెన్ చేయగా ఎంతసేపటికి ఓపెన్ కాకపోవడంతో పలువురు పెద్ద మనుషులు డోరు మరియు కిటికీ పగలగొట్టి ఉరి వేసుకొని నిస్సహాయ స్థితిలో ఉన్న రమ్యను గమనించి కిందికి దింపగా అప్పటికే రమ్య ప్రాణం గాల్లో కలిసిపోయిందని నిర్ధారణకు వచ్చారు.వెంటనే స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశాగా స్థానిక ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి సిబ్బందితో వచ్చి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తూ పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. ముగ్గురు పిల్లలు ఉన్న ఉరివేసుకొని చనిపోవడం చాలా బాధాకరమని కుటుంబంలో మరియు గ్రామంలో విషాదఛాయలు అనుముకున్నాయి. రమ్య భర్త దుబాయ్ లో ఉండడంతో భార్య మృతుని తెలుసుకున్న కృష్ణారి వచ్చిన తర్వాత బుధవారం రోజున రమ్య అంత్యక్రియలునిర్వహించనున్నారు
నిరుపేద కుటుంబానికి వీరిని దయమైనీలు పెద్ద మనసు అంత్యక్రియలకు. దినకర్మలకు ఆదుకోవాలని బొప్పాపూర్ గ్రామస్తులు వేడుకుంటున్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసినయార్లగడ్డ

**గన్నవరం : నియోజవర్గం( జన సముద్రం న్యూస్ )**
గన్నవరం నియోజకవర్గం లోని నలుగురు రోగులకు వైద్య చికిత్స నిమిత్తం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి  మంజూరైన ఎల్ఓసిలు చెక్కులను రోగుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అందజేశారు.
మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండలం పాతపాడు గ్రామానికి చెందిన వేమండ లక్ష్మయ్య కు రూ. 1.5లక్షలు, రామవరప్పాడుకు చెందిన బొల్లు శ్రీదేవికి రూ. 50 వేలు,ఇదేగ్రామానికి చెందిన జరుగు వెంకటేశ్వరమ్మ కు రూ. 50 వేలు, ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామానికి చెందిన గాదే కార్తీక్ కు రూ. 1.20 లక్షలు, మండల కేంద్రమైన ఉంగుటూరు గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ సుభానిబి కి రూ. 80 వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఎల్ఓసిలు, చెక్కులను కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ చిరుమామిళ్ల సూర్యంతో కలిసి యార్లగడ్డ రోగుల కుటుంబసభ్యులకు అందచేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ వైద్యచికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటుందని ఈ పథకాన్ని పేద రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ఈకార్యక్రమంలో నాయకులు కొల్లా ఆనందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**సూర్యం ను అభినందించిన యార్లగడ్డ :**



కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన చిరుమామిళ్ల సూర్యంను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభినందించారు. మంగళవారం సాయంత్రం సూర్యం యార్లగడ్డ ను కలిసి తనకు పదవి రావడానికి సహకరించిన యార్లగడ్డకు ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ సందర్భంగా శాలువా కప్పి సూర్యాన్ని అభినందించారు.

# ఎల్ఎండీ గేట్ల ఎత్తివేత.. నాలుగు వేల క్యూసెక్కుల విడుదల

## సాగు,తాగు నీటి టెన్షన్ ఇక లేదు - ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్ 9**
లోయర్ మానేరు డ్యామ్ (ఎల్ఎండీ) ఎగువన మిడ్ మానేరు నుంచి భారీ వరదనీరు చేరడంతో రిజర్వాయర్ వద్ద గల 10, 11 నెంబర్ గేట్లను మంగళవారం సాయంత్రం ఎత్తివేశారు. దీంతో నాలుగు వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.
ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎస్సారెస్పీ ఎస్సీ పెద్ది రమేశ్ తదితరులు పాల్గొన్నారు.ఎల్ఎండీ పూర్తి సామర్థ్యం 24.034 టీఎంసీలు కాగా, వరుణుడి వరప్రసాదంతో ప్రస్తుతం 23.516 టీఎంసీల వరకునిండింది.దీంతోజలాధికారంనిర్ణయానుసారం గేట్లు ఎత్తివేయాల్సి వచ్చింది.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే  మాట్లాడుతూ, “ఇన్‌ఫ్లో భారీగా వస్తుండటంతో రిజర్వాయర్ నిండుకుండలా మారింది. వచ్చే ఏడాది సాగు, తాగునీటి సమస్యే ఉండదు. రైతులు ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలి” అని సూచించారు. కరీంనగర్ నుంచి సూర్యాపేట వరకు దాదాపు తొమ్మిది లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ ఇంజినీర్లు సదయ్య, శ్రీనివాస్, గీతిక, సంజన, వంశీధర్, వెంకటేశ్, కిరణ్, సీపీ కార్యాలయ సిబ్బంది, స్థానిక పోలీసులు, కాంగ్రెస్ నాయకులు బండారి రమేశ్, సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మోరపల్లి రమణారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బిజెపి నాయకులు

## యూరియా కొరతకు కాంగ్రెస్ నేతలే కారణం అన్న బిజెపి నాయకులు


**జన సముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 9:**
సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను మంగళవారం దగ్ధం చేశారు. యూరియా కొరతకు కాంగ్రెస్ ప్రభుత్వానిదే కారణమని అంటూ నినాదాలు చేశారు.
ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు ఖమ్మం వెంకటేశం, మండల కమిటీ అధ్యక్షులు జాలిగాం రమేష్ లు మాట్లాడుతూ,
రసాయన పరిశ్రమల్లో యూరియా వాడకం మూలన కాంగ్రెస్ మంత్రుల బడా నాయకుల పరిశ్రమలకు యూరియా మళ్లింపుతో రైతులకు యూరియా కొరత సృష్టించి, కేంద్ర జౌళి ప్రభుత్వం పై నిందలు వేయడం కాంగ్రెస్ పార్టీకి తగునా అని బిజెపి నాయకులు విమర్శించారు.
వాన కాలం పంటలకు గతేడాది సెప్టెంబర్ 8.వరకు 8.05 మెట్రిక్ టన్నుల యూరియా కొనుగోలు జరిగినప్పుడు రాని యూరియా కొరత ఇప్పుడు ఎందుకు వచ్చిందో కాంగ్రెస్ నేతలే సమాధానం చెప్పాలని అన్నారు.
ఈ ఏడు వానాకాలం పంటలకు సెప్టెంబర్ 8.వరకు 8.23 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు జరిగింది ఇంకా 25.వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ ఉంది ఎందుకు రైతులకు యూరియా అందించలేకపోతున్నారో రైతులకు సమాధానం చెప్పవల్సింది పోయి నరేంద్ర మోదీ గారిపై కేంద్ర ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం సాగిస్తారా ఇదేనా కాంగ్రెస్ ప్రజాపాలన అని బిజెపి నాయకులు ప్రశ్నించారు.
వ్యాపారులతో కాంగ్రెస్ నాయకులు కుమ్మక్కై బ్లాక్ మార్కెట్ ద్వారా యూరియా విక్రయాలు సాగిస్తూ యూరియా కొరత సృష్టించే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను కోహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ స్టాచ్ వద్ద బిజెపి మండలశాఖ నేతృత్వంలో దగ్ధం చేసి ప్రజలను రైతులను అన్ని విధాలా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెదిగాలని నినాదాలు చేస్తూ నిరసన



ప్రదర్శన నిర్వహించారు.
కాంగ్రెస్ నాయకులకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి యూరియా ఎంత పంపించారో కనీస అవగాహన లేకుండా ముందు చూపులేకపోవడం సెప్టెంబర్ 8.వరకు గతం కంటే ఎక్కువ యూరియా కొనుగోలు జరిగింది కూడా తెలియకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇస్తానని చెప్పిన హామీలు వృద్ధులకు వితంతువులకు 4.వేలు వికలాంగులకు 6.వేలు పింఛన్ పెంపు, మహిళలకు 2500 లు, పెళ్ళైయిన అమ్మాయికి తులం బంగారం 1.లక్ష రూపాయలు నిరుద్యోగ యువతకు ఇస్తానని చెప్పిన నిరుద్యోగ భృతి కామారెడ్డి డిక్లరేషన్ 42%శాతం బిసి రిజర్వేషన్లు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక హామీలు విస్మరించి ప్రజలు దుమ్మెత్తిపోస్తున్న ఈ తరుణంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను కప్పి పుచ్చుకోవడానికే ప్రజల దృష్టిని మళ్ళించేందుకే కేంద్ర ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం సాగించేందుకు రోడిపైకి వచ్చి ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల విధానాన్ని ప్రజలు లోతుగా ఆలోచించాలని కోరారు బిజెపి పార్టీ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం 2014 నుండి అధికారంలో ఉన్నది 2024 వరకు తెలంగాణ రాష్ట్రం లో యూరియా కొరత రానిది కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఎందుకు యూరియా కొరత ఏర్పడిందో ఒకసారి రైతాంగం ఆలోచోస్తే కాంగ్రెస్ నాయకులే బ్లాక్ మార్కెట్ కు తరలించి చేసే దందా పుణ్యమా?లేక పరిశ్రమలకు తరలిస్తున్న పాపమా? ఈ యూరియా కొరత అనేది అర్థమవుతుందని తెలిపారు అనవసరంగా అవగాహన లేకుండా కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వం పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మలను దగ్ధం చేసే చిల్లరవేశాలు చేస్తే బిజెపి ఆధ్వర్యంలో కూడా ఊరూరా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం దిష్టిబొమ్మలను దగ్ధం చేసే కార్యక్రమాలకు పిలుపునిచ్చే పరిస్థితి తయారు చేసుకోవద్దని కాంగ్రెస్ నాయకులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో జాలిగం రమేష్, ఖమ్మం వేంకటేశం,తో పాటుగా మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి,పిల్లి నర్సయ్య, గుగ్గిళ్ల శ్రీనివాస్, మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, బండ జగన్,మ్యాకాల సురేందర్ రెడ్డి, రామంచ రాంచంద్రరెడ్డి, కక్కర్ల దామోదర్, కంది సత్యనారాయణ రెడ్డి, చేపూరి తిరుపతి, నాగు అజయ్, ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి, బోలుమల్ల ఆంజనేయులు, కొండబత్తిని సతీష్, నరాల శ్రీకాంత్, దాసరి వెంకటేష్, చిగురు సంజీవరెడ్డి, బండ సుమన్, ముంజ సాగర్, గుళ్ల సతీష్, జాలిగం అనిల్, దానావేని రమేష్,ఎడమల రాజు, గొర్ల వెంకటస్వామి, అన్నాడి మధుసూదన్ రెడ్డి, పందిపల్లి రవితేజ, సూరు రాజు, జాగిరి శ్రీనివాస్, కత్తెర శ్రీనివాస్, అందవేని రాములు, గుర్రం వెంకటరెడ్డి, మెండే సంతు, సంగెం మహేష్, శతావేని హరీష్,జాగిరి పర్శరాములు, రాగుల మహేష్, రాజు, ఇట్టిరెడ్డి బాల్ రెడ్డి,మూల రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి, కొమ్మిడి సంజీవరెడ్డి, పెరుగు సంజీవరెడ్డి, మెట్టు సంజీవరెడ్డి, దొంగల మహేందర్ రెడ్డి, బట్టు రవీందర్ రెడ్డి, రాగుల రాకేష్, తడకల సంజీవరెడ్డి, కరెడ్ల నర్సింహారెడ్డి, పులగుర్ల రాజిరెడ్డి, జాలిగం బాలయ్య, గువ్వాడి రవీందర్, పోలు సంతోష్, బోయిని యాదయ్య, కొత్తూరు వెంకటేష్, బుర్ర రమేష్, ఎగుర్ల ఐలేష్, కే రాజు, సతీష్, సీఎచ్ సంపత్, శ్రీనివాస్, ఐలయ్య, పి. సురేష్, తదితరులు పెద్దఎత్తున హాజరయ్యారు.

# రైతు ఋణమాఫీ చేయించేలా సహకరించాలని వజ్రేశ్ యాదవ్ కు విజ్ఞప్తి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(సెప్టెంబర్.09)జనసముద్రం న్యూస్**
ఘట్ కేసర్ సహకార సంఘంలో ఋణాలు పొందిన రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఋణమాఫీ పథకం త్వరగా వర్తింపజేయడం కోసం ప్రయత్నించాలని రైతు ఋణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం రోజున మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్ ని కలిసి విజ్ఞప్తి చేశారు.సహకార సంఘంలో 1,189 మంది రైతులు ఋణాలు పొందగా ప్రభుత్వం ప్రకటించిన ఋణమాఫీ ఇప్పటి వరకు రాలేదని,జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబుకి తెలియజేసి,జాబితాలో ప్రకటించిన రైతులకు ఋణమాఫీ అమలు చేయించేలా సహకరించాలని కోరారు.సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి,ఋణమాఫీ సాధన సమితి కన్వీనర్ కంట్లం గౌరీశంకర్,సొసైటీ డైరెక్టర్లు రేసు లక్ష్మారెడ్డి,కౌమిరెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డి,గోపు బాల్ రాజు యాదవ్,మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ నల్లోల్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్ ఆవిష్కరించిన ఎస్ఐ అభిలాష్

**జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 9:**
**( కోహెడ ప్రసాదరావు)**



సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని మండల ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ను స్థానిక ఎస్సై పుల్ల అభిలాష్ మంగళవారం ఆవిష్కరించారు. హైదరాబాదులో ని నార్సింగ్ లో ఈనెల 19 నుండి మూడు రోజులపాటు జరగబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్ సమావేశముకు సంబంధించిన వివరాలు ఆ పోస్టర్లో పొందుపరిచారు. పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఎస్ఐ అభిలాష్ మాట్లాడుతూ, ఫోటోలను చిత్రించడం ఒక అద్భుతమైన కళ అంటూ ఫోటోలు మధురమైన జ్ఞాపకాలే కాకుండా చరిత్రకు సాక్షాలు గా ఉంటాయని అన్నారు. ఫోటోగ్రఫీ వృత్తిని ఎంచుకున్న అందరికీ అభినందనలు తెలిపారు. టెక్నాలజీ పరంగా ప్రపంచం ముందుకు వెళ్తున్న తరుణంలో ఒకప్పటి ఫోటోగ్రఫీకి ఇప్పటి ఫోటోగ్రఫీకి చాలా మార్పులు చోటుచేస్తున్నాయని అన్నారు. ఒకప్పుడు నెగటివ్ తో తీసిన ఫోటోకి ఇప్పుడున్న టెక్నాలజీతో( హెచ్డి)హై డెఫినిషన్ క్వాలిటీతోఎంతోఅందంగారూపుదిద్దుకుంటున్నాయని ఇంకా త్వరలోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)రాబోతుందని ఏఐ ద్వారా మంచి చెడు రెండు రకాల వినియోగం ఉంటుంది కాబట్టి మంచికే వినియోగించాలని,ఇలాంటి ఎన్నో సాంకేతిక ప్రావిణ్యత సంపాదించుకోవడం కై ఇలాంటి ఎక్స్పోలు దోహదపడతాయని అన్నారు.ఇలాంటి ఎక్స్పోలను అందరు సందర్శించి అప్డేటెడ్ కెమెరాలు ప్రింటర్ లు ఇంకా ఎన్నో రకాల టెక్నికల్ ఐటమ్స్ గురించి తెలుసుకొని ఈ వృత్తిలో నైపుణ్యాన్ని పొందితే, వృత్తిలో ఎదుగుదలతో పాటు,ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుందని అన్నారు.అనంతరం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కేవై చారి మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం నాటి ఫోటోగ్రఫీ ఎంతో కఠినమైనదని, ఇప్పుడు టెక్నికల్ గా కొత్త కొత్త ఫీచర్స్ తోని కొత్త కెమెరాలు వస్తున్నాయిని చెప్పారు. గతంలో కొత్త కెమెరా మార్కెట్ లోని రావాలంటే కనీసం ఎనిమిది నుండి పది సంవత్సరాలు పట్టేది కానీ నేటి రోజుల్లో పోటీ ప్రపంచంలో ఆరు నెలల వ్యవధిలోని కొత్త కెమెరాలు పుట్టుకొస్తున్నాయిని తెలిపారు. ఒకప్పుడు కొనికా ,కోడాక్ నెగిటివ్ ఫిలిం రోల్స్,పేపర్ మాత్రమే ఉండేది ,కానీ ఈ పోటీ ప్రపంచంలో వాళ్లు ముందడుగు వేయక ఇప్పుడున్న ఫోటోగ్రాఫర్లకు కనీసం ఆ పేర్లు సైతం తెలియకుండా పోయాయిని ఆవేదన చెందారు. ప్రతి ఫోటోగ్రాఫర్ ఇలాంటి ఎక్స్పోలను వర్క్ షాప్ లను సద్వినియోగం చేసుకొని తోటి ఫోటోగ్రాఫర్ కన్నా భిన్నంగా వృత్తి నైపుణ్యాలను సంపాదించి ముందడుగు వేస్తేనే ఆర్థికంగా తమ కుటుంబాలను పోషించుకోగలరని అన్నారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాగరాజు ఉపాధ్యక్షుడు శ్రీధర్,కోశాధికారి శ్రీనివాస్ ,రాజ మల్లయ్య కొక్కుల బానుచందర్, మంద దయాకర్, శ్రీకాంత్, శ్రీ హర్ష ,రమేష్, యాద గౌడ్, అంజి, తదితరులు పాల్గొన్నారు




# హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాళోజీ జయంతి వేడుకలు

**జనసముద్రం న్యూస్,హుజురాబాద్ సెప్టెంబర్ 9**



హుజురాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం రోజున ప్రముఖ కవి,తెలంగాణా ఉద్యమనేత,తెలంగాణ బాషకొరకు,అస్తిత్వం కొరకు పోరాడిన గొప్ప మేధావి కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వి.ఆంజనేయరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వి.ఆంజనేయ రావు కాలేజీ నారాయణా రావు చిత్ర పటానికి పూలమాల వేసి..మాట్లాడుతూ కాళోజీ మహారాష్ట్ర లో జన్మించినప్పటికీ ,మన తెలంగాణా రాష్ట్రములో స్థిరపడిపోయారు,ఇక్కడి వాతావరణముకు,ఇక్కడి భాష , యాసకు,హక్కుల కొరకు తనదైన శైలిలో రచన రూపంలో రాష్ట్ర ప్రజలను ఎప్పటికప్పుడు తేజోవంతులుగా మార్చారు,అంతే కాకుండా నిజాం వ్యతిరేక విధానాలను,పెత్తందారి తనాన్ని ఎదుర్కోవడానికి యువతను మేల్కొలిపినారు,ప్రశ్నించే తత్వం ఉండాలి,నీతి నిజాయితీ గల ప్రభుత్వం,రాజకీయం,ప్రజల్లో సహాయసహకారాలు ఉండాలి అంటూ నా గొడవ పుస్తక రచన తో తెలంగాణా యాసతో చక్కని కవితలు,పద్యాలు,రచనలు చేసి,తెలంగాణా భాషను కాపాడుకోవాలి అని తన పుస్తక రచనల్లో తెలిపారు.మనుష్యులలో స్వార్థం వీడి స్నేహభావం ఉండి,తెలంగాణ రాష్ట్ర భాషను కాపాడుకోవాలి అని ఎప్పటికీ తపనపడిన సాధారణ కవి అని విద్యార్థులనుదేశించి ప్రసంగించారు.

# నీటిపారుదల ప్రాజెక్టుల సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం



**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.09)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**

హైదరాబాదులోని ఎర్రమంజిల్ జల సౌదాలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సంబంధించిన నీటిపారుదల ప్రాజెక్టులసమీక్షసమావేశంలోముఖ్యఅతిథిగానీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలు,కలెక్టర్లు, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కొమెర దుర్గారావు కి ధన్యవాదాలు తెలిపిన కోమటి వీరు టీం, నాయకులు, కార్యకర్తలు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 09**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర వెల్ఫర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు కి కోమటి వీరు టీం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఢిల్లీలో కాళ్ల బేరాలు..ఏపీలో వీధి నాటకాలు..?
## ఇది ఏపీ లో వైసీపీ పార్టీ తీరు.. : యాగంటి మల్లిఖార్జునరావు



**జనసముద్రంన్యూస్, మాచర్ల , సెప్టెంబర్ 09:**

వైసిపి పార్టీ చేసే అన్నదాత -పోరుబాట డ్రామా అని, రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క రైతు సోదరుడు నమ్మడు. యూరియా సమస్య దేశమంతా ఉంది. కానీ ఏపీపై ఆ ప్రభావం పడకుండా సీఎం నారా చంద్రబాబు నాయుడు పర్యవేక్షిస్తున్నారు అని,కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి
ఈ రోజు కూడా 50 వేల టన్నులు రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు కేటాయింపు చేశారని వెల్లడించారు. కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత రబీ సీజన్ ముందే అన్నదాత -సుఖీభవ తో రైతులకు వారి అకౌంట్లో నగదు జమ చేయడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రతిపాదికంగా పనులు పూర్తి చేస్తున్నారని, హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు కృష్ణా జలాలను నీరు ప్రవహించి రాయలసీమ ను రతనాల సీమ చేశారు అని, రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎకరాకి నీరు అందించి రైతు కళ్ళళ్లల్లో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని వెల్లడించారు. కూటమి పార్టీల అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉన్న అన్నదాతకు అండగా ఉంటూ వ్యవసాయ రంగానికి మరియు సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేసి వాటిని అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వాన్ని ది అని వెల్లడించారు. వైసిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతు సోదరుల దగ్గర కొనుగోలు చేసిన ధాన్యానికి కూడా డబ్బులు చెల్లించలేదు. కూటమి ప్రభుత్వం 1632 కోట్లు నిధులు రైతుల అకౌంట్లో వేసి వారికి అన్ని విధాలా ఆదుకుంది కూటమి ప్రభుత్వం అని యాగంటి వెల్లడించారు. ఢిల్లీలో యూరియా కొరత పేరు ఎత్తే దమ్ము లేక ఇక్కడ వీధి నాటకాలకు జగన్ రెడ్డి తెరలేపారు అని వెల్లడించారు. రాష్ట్రంలో రైతులు అందరూ వైసిపి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మి భయపడాల్సిన పనిలేదని యూరియా సరిపడా నిల్వలు ఉన్నాయని యాగంటి తెలియజేశారు. పదిరోజుల్లో 23,592 మెట్రిక్ టన్నుల యూరియా వస్తోందన్న అధికారులు తెలిపారని చెప్పారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్ పై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఇప్పటికే సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎరువుల కేటాయింపు పై కేంద్రమంత్రి నడ్డాతో సీఎం చంద్రబాబు మాట్లాడారని విలేకరుల సమావేశంలో యాగంటి వెల్లడించారు.
కాకినాడకు వచ్చే నౌకలో 7 రేక్‌ల యూరియా ఏపీకి ఇవ్వాలని సీఎం చంద్రబాబు కోరగా.. సీఎం చంద్రబాబు విజ్ఞప్తికి కేంద్ర మంత్రి నడ్డా సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. కాబట్టి రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క రైతు సోదరులు ఆందోళన చెందాల్సిన పనిలేదని ప్రతి ఒక్కరికి సరిపడా యూరియా, డిఏపి కట్టలు పుష్కలంగా ఉన్నాయని కావున రైతు సోదరులందరూ కూడా మీకు దగ్గరలో ఉన్న రైతు భరోసా కేంద్రాలలో మరియు సొసైటీ ఆఫీసులలో మరియు డిసిఎంఎస్ కేంద్రాలలో మందు కట్టలు అందుబాటులో ఉంటాయని యాగంటి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్యామరాజుపురం గ్రామ సర్పంచ్ తాటి రామారావు, గోలి వెంకటేశ్వర్లు, ఎస్సీ నాయకుడు రమేష్, తిక్క కొండలు,దుర్బాగులు ప్రసాద్ రావు, కృష్ణ,రఫీ , పాల్గొన్నారు..

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram